


ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా యోగా డే

పాల్గొన్న విద్యార్థులు, పలువురు ప్రముఖులు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 22, జూన్ 2025 16 పేజీలు



# యోగాతో.. సంపూర్ణ ఆరోగ్యం

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో కళాశాలలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలలో యోగా డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పలు రకాల ఒత్తిళ్లతో జీవితం గడుపుతున్నారని దీని నుంచి బయటపడాలంటే ప్రతి రోజూ కచ్చితంగా యోగా చేయాలని తెలిపారు. దీని వల్ల మానసిక ప్రశాంతత లభింస్తుందని అన్నారు.





వివరాలు లోపలి పేజీల్లో..



# సమరానికి.. బీజేపీ సన్నద్ధం

2 లో..

- పార్టీ ఇన్చార్జిల నియామకానికి కసరత్తు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరి పోరుకు నిర్ణయం
- జిల్లా, మండల స్థాయిలో వర్క్ షాపుల నిర్వహణ
- 25న ఎమర్జెన్సీ డేకు వ్యతిరేకంగా కార్యక్రమాల నిర్వహణ
- కాంగ్రెస్ వైఫల్యాలే లక్ష్యంగా ప్రచార కార్యాచరణ
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండేలా ప్రణాళిక

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర నాయకత్వం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. జరగబోయే ఎన్నికలకు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని పేర్కొనడంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల నిర్వహణ కొంత ఆలస్యమైనప్పటికీ ఇప్పటినుంచే గ్రౌండ్ లెవెల్ లో పార్టీని మరింత బలోపేతం చేసి అన్నిచోట్ల పోటీ చేసి ఆధిక్యతను చాటుకునే దిశగా రాష్ట్ర పార్టీ నాయకత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసింది. హైదరాబాదులో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పదాధి కారులతో నిర్వహించిన వర్క్ షాప్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పలు సూచనలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి చైతన్యపరిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేలా పార్టీ శ్రేణులు



# దళితులకు అందని ద్రాక్షలా.. పథకాలు

2 లో..

- ప్రొసిడింగ్స్‌కే పరిమితమైన ప్రయోజనాలు
- రెండో విడత అందని దళిత బంధు సాయం
- ఖాతాల్లో జమ అయి మూలుగుతున్న రూ.కోట్ల నిధులు
- మరో స్కీం కోసం దరఖాస్తు పెడితే తిరస్కరణ
- ఆశగా ఎదురు చూస్తున్న బాధిత దళిత లబ్దిదారులు

భువనగిరి- ప్రభాతవార్త

దళితుల జపం చేస్తూ పాలకులు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చివరగా అందని ద్రాక్షాగానే మారుతున్నాయి. దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించడన్న చందంగా దళితుల సంక్షేమ నిధులు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయి. లబ్దిదారులుగా ఎంపికై మంజూరు అయిన సంక్షేమ నిధులు చేతికి అందక ఒకవైపు, మరో పథకానికి దరఖాస్తు చేసుకుంటే అర్హత లేక బాదిత దళితుల పరిస్థితి రెంట చెడ్డ రేవడిగా మారింది. సంక్షేమ ఫలాలు ఊరించడమే తప్పా ఉనికిని నిలబెట్టే ఆర్థిక పరిపుష్టి వైపు అడుగులు దూరంగా ఉన్నాయి. లబ్దిదారులుగా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఎంపికకు నోచుకోక ఇబ్బందులు పడుతున్న దళితులు కొందరైతే, సంక్షేమ పథకాలకు ఎంపికై కంచంలో వడ్డించినా తినలేని బహుజన పదార్థంగా మారిన వైనం దళితుల్లో తీవ్ర ఆవేదన మిగులుతుంది. కొన్ని పథకాలకు నిధుల కొరత ఏర్పడగా, మరికొన్ని పథకాలకు దండీగా నిధులు ఉన్నా రాజకీయ దురుద్దేశంతో చేతికి అందడం లేదు. పాలకులు, ప్రభుత్వాలు మారినా తమ ఆశలు ఆడియాశలేననే నిర్వేదనలో ఉన్నారు. గత ఐదేళ్ల క్రితం

## సమరానికి బిజెపి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేయాలని ఆదేశించడంతో గ్రామస్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఫోకస్ పెట్టారు. ఎన్నికల్లో బిజెపికి కలిసి వచ్చే అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని, అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూడాలని పార్టీ నాయకత్వం ఆదేశించడంతో పార్టీ శ్రేణులు అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గెలుపొందేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించుకునేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేసేందుకు నిర్ణయించుకుంది. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి తదితర పార్టీలతో ఢీకొట్టేందుకు సిద్ధమవుతుంది. ఒంటరి పోరులో కలిసి వచ్చే అంశాలను తీసుకొని అభ్యర్థుల గెలుపు కృషి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. త్వరలో వరస ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీల ఎన్నికలు జరగనున్నందున ఒంటరి పోరు చేసి మెజార్టీ స్థానాల్లో గెలుపొంది ఆధిక్యతను చాటుకునేలా పార్టీ అధిష్టానము దృష్టి సారించింది. ఈ క్రమంలోనే జిల్లా, పార్లమెంటు, అసెంబ్లీ, మండలాల వారీగా ఇన్చార్జిలను నియమించేందుకు కార్యాచరణ రూపొందించింది. ఈ నెలాఖరు వరకు స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జిలను నియమించేలా కసరత్తు చేస్తున్నారు. ఇన్చార్జిల నియామకం తర్వాత సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను రూపొందించనున్నారు. ఆ తర్వాత పార్లమెంటు, జిల్లా, మండల స్థాయిలో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేస్తారు. జులై మొదటి వారంలో రాష్ట్రస్థాయి లోకల్ బాడీ ఎన్నికల వర్క్ షాప్ లను నిర్వహించడంతోపాటు జిల్లా మండల స్థాయిలో వర్క్ షాపులను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వర్క్ షాప్ ల ద్వారా పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను వర్క్ షాప్ ల ద్వారా వివరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా రూట్ మ్యాప్ కూడా తయారు చేసుకునే పనిలో పార్టీ నాయకత్వం నిమగ్నమైంది. సదరు రూట్ మ్యాప్ ప్రకారము గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార నిర్వహణ చేపట్టనున్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా ఇక రాష్ట్రవ్యాప్తంగా పర్యటించనున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సమరంలో సత్తా చాటే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. బిజెపిని అడ్డుకునేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు చేస్తున్న కుట్రలను సైతము ప్రతిఘటించేందుకు బిజెపి పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. 6 గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైనందున విస్తృతంగా ప్రచారం చేసి ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందేలా చూస్తున్నారు. ఇప్పటినుంచి ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలను నిర్వహించనున్నారు. వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు అభ్యర్థులను గెలిపించుకునేలా ప్రతి కార్యకర్త కృషి చేసే విధంగా బిజెపి చర్యలు తీసుకుంటుంది. ఈ నెలాఖరులోపు ఎన్నికల ఇన్చార్జిలను నియమించగానే ప్రచారంపై ఫోకస్ పెట్టనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 శాసనసభ నియోజకవర్గాలు, రెండు లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి.

నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలో 17 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 235 ఎంపీటీసీ స్థానాలు, 23 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 31 జెడ్పిటిసి స్థానాలు 350 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసి స్థానాలు 176 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి.

ఐదు మున్సిపాలిటీలు సూర్యాపేట జిల్లాలో ఉండగా మిగిలిన 14 మున్సిపాలిటీలు నల్లగొండ ,యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నాయి. అన్ని స్థానాల్లో బిజెపి ఒంటరిగానే పోటీ చేసేందుకు నిర్ణయించుకుంది. కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బిజెపి తెలంగాణ రాష్ట్రంలో కూడా పుంజుకుంటుంది. ఈ క్రమంలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసి మెజార్టీ స్థానాల్లో గెలుపొందేందుకు సిద్ధమవుతుంది. దేశంలో బిజెపి ప్రభంజనం వీస్తుంది. పలు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారంలో ఉంది. తెలంగాణలో కూడా అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తుంది. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీని బలోపేతం చేస్తే రాష్ట్రస్థాయిలో కూడా బలపడి అధికారంలోకి రావచ్చని బిజెపి భావిస్తుంది. ఈ నేపథ్యంలోనే మండల జిల్లా పార్లమెంటు స్థాయిలలో ఇన్చార్జిల నియామకము చేపట్టి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.

## దళితులకు అందని ద్రాక్షలా పథకాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో దళితుల అభ్యున్నతి కోసం 5800 మంది లబ్ధిదారులను సబ్సిడీ రుణాల కింద ఎంపిక చేశారు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 353 మంది లబ్ధిదారులకు రూ.5.56 కోట్ల నిధులు మంజూరు చేస్తే అందులో రూ.4.2 కోట్లను సబ్సిడీ రూపకంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. నల్లగొండ జిల్లాలో 1019, సూర్యాపేట జిల్లాలో 632 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి బ్యాంకుల్లో ఖాతాలను ఓపెన్ చేశారు. ఐదేళ్లు గడిచిపోతున్నా నయా పైసా లబ్ధిదారుల ఖాతాల్లో జమకు నోచుకోలేదు. ఇదిలా ఉంగగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిల్వ నీడ లేని దళిత నిరుపేద కుటుంబాల్లో వెలుగు రేఖలు నింపాలన్న లక్ష్యంతో దళిత బంధు పథకానికి పచ్చ జెండా ఊపింది. తొలి విడత రాష్ట్ర వ్యాప్తంగా 9937 యూనిట్లను మంజూరు చేయగా, మలి విడతలో 471 యూనిట్లను మంజూరు చేసింది. తొలి విడతలో ఎంపికైన లబ్ధిదారుల ఖాతాల్లో నిల్వ ఉన్న రూ.324.75 కోట్లను విడుదల చేయాలంటూ జనవరి 28, 2025న సాక్షాత్తు షెడ్యూల్ కులాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ అయినా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఏ ఒక్క దళిత లబ్ధిదారుడికి ఖాతాల్లో నిల్వ ఉన్న నిధులను విడుదల చేసుకునేలా స్పష్టత నివ్వకపోవడంతో బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 64 మందికి, సూర్యాపేట జిల్లాలో 31 మందికి, నల్లగొండ జిల్లాలో 10 మంది లబ్ధిదారులు ఆరు నెలలుగా ఆశగా ఎదురు చూస్తున్నారు. రెండో విడత దళిత బంధు పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా 471 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి రూ.9.88 కోట్ల నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులకు తక్షణమే యూనిట్లను గ్రౌండింగ్ చేసి నిధులను విడుదల చేయాలంటూ సంబంధిత అధికారులకు ఆరు మాసాల క్రితం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా రాజకీయ సమీకరణాల మధ్య అధికారులు అటువైపుగా అడుగులు వేయలేని పరిస్థితి యాదాద్రి జిల్లాలో కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. వాస్తవంగా రెండో విడత రాష్ట్ర వ్యాప్తంగా 471 మంది లబ్ధిదారులకు రూ.9.88 కోట్ల నిధులు మంజూరు

అయితే అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 254 మంది లబ్ధిదారులకు రూ.7.62 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఆరు మాసాలు గడిచిపోతున్నా, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయినా అధికారులు గ్రౌండింగ్ చేయకపోతుండటంతో లబ్ధిదారులు నిత్యం కలెక్టరేట్ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి దాపురించింది. దళిత సామాజిక వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలని గత ఐదేళ్ల క్రితం ఎంపిక చేసిన లబ్ధిదారులకు నయా పైసా విడుదల చేయకపోవడమే కాకుండా దళిత బంధు పథకం కింద ఎంపికై లబ్ధిదారుల ఖాతాల్లో గత రెండేళ్ల నుంచి రూ.కోట్ల నిధులు మూలుగుతున్నా గ్రౌండింగ్ చేయని అధికారుల వైఖరిపై దుమ్మెత్తి పోస్తున్నారు.

## కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా భూమి పూజ

*కాటారం, జూన్ 21, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కోసం నూతనంగా గద్దెను నిర్మించడానికి భూపాలపల్లి ఇంచార్జ్ రుద్రారపు రామచంద్రం భూమి పూజ చేసి ప్రారంభించినట్లు ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ తెలిపారు. మండలకేంద్రంలో జూలై 7వ తేదీన ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని, సామాజిక న్యాయం సాధించిన మందకృష్ణ మాదిగ ఆశయాలను నెరవేర్చడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాటారంలో ప్రతి ఊరిణ ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి అధ్యక్షతన భూమి పూజ చేయగా చిరంజీవి టెంకాయ కొట్టి గద్దెనిర్మాణం కోసం తన వంతుగా అతి త్వరలోనే నిర్మాణం చేసి మందకృష్ణ మాదిగ ఆశయాలు కొనసాగిస్తామని, జూలై 7వ తేదీన అన్ని వర్గాల ప్రజలతో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భూమి పూజ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బీపెల్లి చిన్ని, సంతోష్, దేవేందర్, మహాదేవపూర్ మండలాధ్యక్షులు బెల్లంకొండ సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*కాటారం, జూన్ 21, ప్రభాతవార్త*



ఇటీవల కాటారం నూతన డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డితో పాటు యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు చీటూరి మహేష్, జాగిరి రాజబాబు, కోడి రవికుమార్, చీర్ల తిరుపతి, మేడిపల్లి కిరణ్, చినాల బ్రహ్మారెడ్డి, కామిడి వెంకట్‌రెడ్డి, చీర్ల సమ్మిరెడ్డి, బండారి శ్రీధర్, మారగోని శ్రవణ్, జూకంటి రమేష్, దేవేందర్, సురేందర్ రెడ్డి, బీసుల నర్సయ్య తదితరులు ఉన్నారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం చేకూరుతుంది

**-కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కస్తూరిబాలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు**

*కాటారం, జూన్ 21, ప్రభాతవార్త*



యోగాతో మానసిక ఆరోగ్యం, శారీరక ధృఢత్వం పెంపొందుతాయని కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత పేర్కొన్నారు. జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం కస్తూరిబాలో విద్యార్థులు, ఉపాధ్యాయినీల చేత యోగాసనాలు, సూర్య నమస్కరములు చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..యోగా వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో వారితో పాటు ఉపాధ్యాయినీలు విజయ, సరిత, అరుణ, రాజేశ్వరి, సుజాత, శిరీష, మణిమాల, రాజమణి, స్వప్న, కవిత, శ్రీలత, నళిని, రాజమణి, శ్రావ్య, లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## డిఎస్పీని కలిసిన బిజెపి నాయకులు

*కాటారం, జూన్ 21, ప్రభాతవార్త*

కాటారం సబ్ డివిజన్ పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను బిజెపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ సూర్య నారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు దుర్గం తిరుపతి, మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, జిల్లాల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్, సదానందం, డోలి అర్జయ్య, చీర్ల అశోక్ రెడ్డి, గండు మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బెగుళూరు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కొయ్యల సారయ్య ఎన్నిక

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహదేవపూర్, జూన్ 21, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు కొయ్యాల సారయ్య, ఉపాధ్యక్షులు కోయ్యాల శ్రీను, కార్యదర్శి మంద ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొయ్యాల రాము, కోశాధికారి మహేష్, ప్రచార కార్యదర్శిగా కోయ్యల సదానందం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై ఏడవ తేదీన అన్ని గ్రామాల్లో దండోరా జెండా ఆవిష్కరణ చేసి అన్న ఏ పిలుపు ఇచ్చిన సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

# సాగర్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

### ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉంటాం ప్రాజెక్టు ఎస్ సి మల్లికార్జునరావు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.శనివారం ఉదయం,నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్.పి.ఎఫ్,ఆర్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీరింగ్ అధికారి మల్లికార్జునరావు,ఎస్ పి ఎఫ్,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు సతీష్ యోగాశనం గురించి వివరించారు,అనంతరం ప్రాజెక్టు ఎస్సీ మల్లికార్జున రావు మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలం నుంచి వస్తున్న ఒక ఆధ్యాత్మిక, శారీరక సాధన అన్నారు.ఇది శరీరం,మనస్సు,శ్వాసను కలిపి మొత్తం ఆరోగ్యం,శ్రేయస్సును పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు.టెక్నాలజీ పెరడంతో పని తగ్గిందని,తద్వారా రోగాలు పెరుగుతున్నాయన్నాయని చెప్పారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రోగాలు తగ్గుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతమైన మానసిక ఉల్లాసం మన శరీరంలో సక్రమంగా పనిచేస్తాయి, అలా పని చేసినప్పుడే రోగం మన దరిచేరకుండా ఉంటుంది, మానసిక ఒత్తిడి దూరమవుతుందని వెల్లడించారు.శ్వాస వ్యాయామాలు మనస్సును శాంతపరచడానికి,శరీరంలో శక్తి ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడతా యన్నారు.అనంతరం జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు మాట్లాడుతూ ధ్యానం మనస్సును కేంద్రీకరించి,అంతర్గత శాంతిని మరియు స్పష్టతను సాధించడానికి తోడ్పడుతుంది యోగా ఒత్తిడిని, నిద్రలేని సమస్యలను తగ్గించి మంచి నిద్రను ప్రోత్సహిస్తుందన్నారు.యోగా సాధన వల్ల అంతర్గత శాంతి, సంతృప్తి మరియు ఆత్మవిశ్వాసం పెరుగు తాయని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రాజు ఎస్ఈ మల్లికార్జున రావు ను,ఆర్ఐ శ్రీనివాసరావు ను,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు ను,ఘనంగా సాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్,ఎస్ఐ,రఘుబాబు,జెన్కో ఎస్ఐ,కే వెంకటేశ్వర్లు,ఏ ఎస్ఐ లు, పుల్లయ్య మహమూద్,హంబు, ఎస్పీఎఫ్ సిబ్బంది,పాల్గొన్నారు.

# మోడీ విధానాలపై జులై 9న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి

*పెద్దవూర జూన్ 21 ప్రభాతవార్త*



మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం ఆశా వర్కర్స్ యూనియన్ పెద్దవూర మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది.నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నగేష్ కు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై 10 కేంద్ర కార్మిక సంఘాలు జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18 వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి తర్వాత నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, అధికారులకు ,ఎమ్మెల్యే, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్క రించలేదని అన్నారు. బలహీన వర్గాలకు చెందిన మహిళలు నిరంతరం ప్రజల ఆరోగ్య సడెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనా ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ కె బషీర్, ఆశ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్ వెంకటమ్మ,, ఎం సత్తమ్మ,, కోశాధికారి వి జయమ్మ,, ఉపాధ్యక్షులు యన్ మంగమ్మ, బి జయమ్మ, సహాయ కార్యదర్శులు వి నాగమణి, ఆర్ సునీత, కమిటీ సభ్యులు తగరం, ఎల్లమ్మ, జి ప్రేమలత, కవిత, వంగూరి సైదమ్మ,, జి సునీత తదితరులు పాల్గొన్నారు

# ఆడపిల్లలు సమాజానికి మణిహారం

### ఆడపిల్లలను కాపాడుకుందాం గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత



**పెద్ద అడిశర్లపల్లి, 21 జూన్, ప్రభాతవార్త :** ఆడపిల్లలు సమాజానికి మణిహారం లాంటివారు ఆడపిల్లలను మహిళలను సంరక్షణ చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు, శనివారం నాడు పీఏ పల్లి మండల కేంద్రంలోని దుగ్యాల ఆదర్శ పాఠశాల, కస్తూరి బాలికల ఆశ్రమ పాఠశాలలో గర్ల్ చైల్డ్ ఎం ఫార్మెట్ లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అనర్థాల గురించి, సమాజంలో బాలికల సంరక్షణ కొరకు ఉన్న చట్టాలు, హక్కుల పైన వారికి అవగాహన కల్పించారు, మహిళలు విద్యార్థులు అన్ని రంగాల్లో పోటీ పడడంలో ముందంజలో ఉండాలని అన్నారు, గ్రామాలలోని తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వల్ల వచ్చే అనర్థాల గురించి తెలియజేయాలని ఆమె తెలిపారు, యుక్త వయసు వచ్చిన తర్వాతే బాలికలకు పెళ్లిళ్ల చేయాలన్నారు, మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని విద్యార్థులకు సూచించారు, అమ్మాయిలు అబ్బాయిలు కంటే దేనిలో తక్కువ కాదని ఇద్దరు సమానం అని గ్రామంలోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు, కార్యక్రమంలో 1098 సిబ్బంది లక్ష్మణ్ ,అంగన్వాడి టీచర్ సరిత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# యోగాతోనే ప్రపంచ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం

### ది ఆర్ట్ ఆఫ్ లీవింగ్ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** యోగాతోనే ప్రపంచ మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మానసిక ప్రశాంతత, చక్కని ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ప్రతినిత్యం ప్రాణాయామం, మెడిటేషన్, యోగాసనాలు చేయాలని ది ఆర్ట్ ఆఫ్ లీవింగ్ నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలతో పాటు మెడిటేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు ఋషులు తమకు ప్రసాదించిన గొప్ప వరమే యోగ అని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం యోగాసనాలు, మెడిటేషన్ అవసరమని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లీవింగ్ కోర్సు ఒత్తిడిని పారద్రోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని, జీవనశక్తిని పెంపొందించడంతో పాటు ధ్యానం, ఉచ్ఛ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారని వివరించారు. శారీరక మానసిక బలహీనత నుండి విముక్తి పొందవచ్చని, విద్యార్థులు చదువులో రాణించాలంటే ప్రతినిత్యం యోగా, మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యాయులు స్వామి, లతీఫ్, నాగయ్య, వరుణ్ కుమార్, సరిత, శ్రీనివాస్, నాగలక్ష్మి, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు పల్లపు శివ, పల్లపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.ఆరెగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో...మండలంలోని ఆరెగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని విద్యార్థులు పాఠశాల ఆవరణలో యోగా (తెలుగు, ఆంగ్ల అక్షరాలు) ఆకారంలో వినూత్న విన్యాసాన్ని ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకొంది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రేవతి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తమ జీవిత లక్ష్యాన్ని చేరుకునేందుకు యోగా, ధాన్యం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రేషన్ బియ్యం పట్టివేత

*చండూరు21జూన్,ప్రభాతవార్త:*



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం, బొల్లేపల్లి గ్రామానికి చెందిన కునుసోత్ కృష్ణ అనే వ్యక్తి శనివారం 5క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా, కొండాపురం గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మర్రిగూడ మండల వ్యక్తి మృతి

*మర్రిగూడ,21జూన్,ప్రభాతవార్త:*



గత రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మర్రిగూడ మండలకేంద్రానికి డ్రైవర్ చెందిన యాచారపు శ్రీరాములు (బక్కయ్య) మృతి చెందారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు యాచారం శ్రీరాములు ఇదే గ్రామానికి చెందిన బోయపల్లి శంకర్వద్ద డిసిఎం డ్రైవర్గా పని చేస్తున్నాడు. శుక్రవారం బొగ్గులోడ్తో వెళ్లి సంగారెడ్డిలో అన్లోడ్ చేసి తిరిగి వస్తున్న క్రమంలో కీసర పోలీస్ స్టేషన్ సమీపంలో ఔటర్ రింగ్రోడ్డుపై వెనుకనుండి లారీ డిసిఎంను ఢీకొట్టడంతో డిసిఎం బ్యానెట్ విరిగి ముందుభాగం అద్దాలు పగిలి బ్రిడ్జి పైనుండి పడటంతో శ్రీరాములు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుని రెండవ కుమారుడు నాంపల్లి మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.రెండు నెలల క్రితం కుమారుడు,రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోవడంతో ఆ కుటుంబంలో రోధనలు మిన్నంటాయి.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.

# యోగా ద్వారానే మనిషి ఒత్తిడిని తగ్గించుకోవచ్చు: సీఐ సతీష్ రెడ్డి




**హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:** మనిషిని ఒత్తిడి నుండి కేవలం యోగ మాత్రమేస్థిరత్వంలో, సమత్వంలో ఉంచుతుందని హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దివాసును పురస్కరించుకొని అహల్య యోగ సమాజము ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు హాలియాలోని శ్లోకా స్కూల్ వేదికగా ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగాసప్తాహం పేరుతో వారం రోజులు నిర్వహిస్తున్న సప్తాహం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు యోగాను చేయాలని తెలియజేశారు. అనంతరం పలు యోగాసలను చేశారు. కార్యక్రమంలో యోగా గురువులు సైదయ్య, పతాంజలి జానీ, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, సురభి రాంబాబు, కుకుడాల ఆంజనేయులు, రవి నాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**జూన్ 21 ప్రభాత వార్త తిప్పర్తి** మండలంలోని ఇండ్లూరు గ్రామానికి చెందిన జేరిపోతుల శ్రీను ఇటీవల మరణించారు.ఆయనతో పాటు పదో తరగతి చదివిన సహచరులు వారి కుటుంబానికి ఆసరా గా నిలిచారు. రూ 31 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ డబ్బులను పిల్లల స్టడీ కోసం వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల ఆంజనేయులు, భీమంబోయిన శంకర్, లవిశెట్టి రవి, పాక వెంకన్న ,జానిపాషా ఉన్నారు.

# జీవితాన్ని ఆధీనం లోకి తెచ్చుకోవడమే యోగ ప్రక్రియ





*కోదాడ జూన్ 21 ప్రభాతవార్త :*
యోగా అంటే జీవితాన్ని ఆధీనంలోకి తెచ్చుకోవడమేనని ప్రముఖ యోగా గురువు గురూజీ ప్రతాప్ మహారాజ్ పేర్కొన్నారు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కిడ్స్ మహిళా కళాశాలలో స్వర్ణ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. యోగ అంటే జీవితాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవడం అని, ప్రాచీన భారతీయ విజ్ఞానం మానవాళికి అందించిన అపురూప నగ యోగ అన్నారు. దేహాన్ని దేవాలయంగా, జీవుణ్ణి దేవుడిగా, జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా, ఆహ్లాదంగా మలచుకోవడానికి మార్గాన్ని చూపించేది యోగ అని, మానవాళికి అందుబాటులో ఉన్న అతి పెద్ద భాగ్యం యోగ అన్నారు. యోగ సంతోషాన్ని, సౌఖ్యాన్ని ఏక కాలం లో అందిస్తుందని, యోగ ఆసనాలు ఒత్తిడి దూరం చేస్తాయని, యోగ నిరంతర ప్ర క్రియ అని, యోగాసనాల ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచారు. కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడు తూ, విద్యార్థి నులు యోగ ను దిన చర్య గా పాటించాలని, యోగ తోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు గా ఉంటారని అన్నారు. యోగ కార్యక్రమం లో ప్రముఖ బ్రీతింగ్ కోచ్ నిపుణులు గెల్లా బద్రీనాథ్ పాల్గొని, విద్యార్థినులకు బ్రీతింగ్ మెలుకువ లు నేర్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ ీ నాగార్జున రావు, ప్రోగ్రాం కన్వీనర్ ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, స్వర్ణ భారతి ట్రస్ట్ ఫౌండర్ గాదంశెట్టిశ్రీనివాస్, రాజశేఖర్, విద్యార్థి నులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# చదువుపై ఏకాగ్రత వస్తుంది



*నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:*
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నడిగూడెం ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ యోగ వలన శారీరక, మానసిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు పెంపొందుతాయని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21 న ప్రారంభించారని, అదే రోజున ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు 30 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు యోగాసనాలు చేసినట్లయితే పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. యోగ అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక అలవాటు గా చేసుకోవాలన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి మాట్లాడుతూ యోగా వలన ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి తగ్గి పోటీ పరీక్షల్లో మంచి విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎ యన్ ఎం సుజాత, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి, ఫిజికల్ డైరెక్టర్ సుశీల, పిఈటి శిరీష ఆశాలు, విద్యార్థినులు పాల్గొన్నారు. సిరిపురం ప్రాథమిక పాఠశాల రెండు లో నిర్వహించిన యోగ డే లో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు సుజాత, జ్యోతి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి



*నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం నడిగూడెం మండల పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో వ్యవసాయ కార్మికులతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, 60 సంవత్సరాల నిండిన వ్యవసాయ కార్మికులందరికీ వృద్ధాప్య పింఛన్ 10000 రూపాయలు చెల్లించాలని, ప్రతి వ్యవసాయ కార్మికునికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని, కూలి బందు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటలు పనిదినాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని, కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై ఎనాడు పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు రూపాయలు మాఫీ చేసిందని విమర్శించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్ర కార్మిక సంఘాలు సైతం వివిధ రాష్ట్రాల యూనియన్ లు సైతం ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామీణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సంపతి పిచ్చయ్య, రేఖ తిరపయ్య, కోలపుడి లక్షి ్మ, చింతపల్లి నాగమ్మ, కొచ్చర్ల లక్షి ్మ, గోలి అన్నమ్మ, గోలి ఎంకటి, వీరస్వామి, గోలి కవలమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, కందుల సంజీవరావు, కిన్నెర వెంకటి

## ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం..

*కోదాడ, జూన్ 21, ప్రభాతవార్త:*
నేరాలు పసి కట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం, జిల్లా ఎస్పీ నర్సింహ లు అన్నారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాలు ప్రారంభించి వారు మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని శాంతి భద్రతలను పరిరక్షి ంచాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసి కెమెరా ఏర్పాటు పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్, రూరల్ సీఐ రజిత రెడ్డి, టీ పిసిసి చింతకంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి, డాక్టర్లు సుబ్బారావు, దశరథ నాయక్, అంది సత్యం, రంగారావు ఎస్ఐలు సుధీర్ కుమార్ అనిల్ రెడ్డి రాంబాబు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల పెంపకం, యోగాతో చక్కటి ఆరోగ్యం

*మునగాల జూన్ 21 ప్రభాతవార్త*



చెట్లను నాటి పెంచడం , నిత్యం యోగా చేయడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యం తో ఉంటారని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు, శనివారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో యోగాడే సందర్భంగా ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించి వారితో ఆసనాలు వేయించారు. అనంతరం మొక్క నాటుదాం ,అమ్మ పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో ఏపిఓ శైలజ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.




## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:*





మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాలడుగు ప్రసాద్ మృతి పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, ఆంజనేయులు, కోటేశ్వరరావు, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సంతాపం:** సీనియర్ నాయకులు పాలడుగు ప్రసాద్ మృతి బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఆమె పాల్గొని నివాళులర్పించారు. ప్రసాదు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## యోగ జీవితంలో ఒక భాగం



*నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:*
యోగ జీవితంలో ఒక భాగం అని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేయటం అలవాటు చేసుకోవాలన్నారు. తెల్లబెల్లిలో బిజెపి ఆధ్వర్యంలో యోగ డే నిర్వహించి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కర్నాటి శ్రీధర్, జానీ పాషా, మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం

*మునగాల జూన్ 21 ప్రభాతవార్త*



యోగాతో మానసిక ఒత్తిడి దూరం చేయవచ్చు అని సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో యోగ సనాలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో యోగ ఒక భాగం అని అన్నారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే యోగా ద్వారా మానసికంగా, శారీరకంగా ఉపకరిస్తుందన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని దూరం చేసి మానసిక ప్రశాంతత కలిగించడంతోపాటు ప్రశాంతమైన ఆరోగ్యాన్ని పొందాలంటే యోగ తప్పక చేయాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ప్రార్థన సమయం కు ముందు యోగా చేసినట్లయితే మనసు నిశ్చలంగా ఉండి ఆలోచనలు సంకల్పం వైపు పరుగులు పెడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మునగాల, నడిగూడెం, మోతే పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో తనువు మనసుకు ఉల్లాసం

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ హై స్కూలు కరెస్పాండంట్ మల్లగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ కాశీవిశ్వనాథ్ పర్యవేక్షణలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా నేచర్ క్యూర్ హాస్పిటల్ అదినేత డాక్టర్ కార్తిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ యోగ వల్ల దేహశుద్ధి,ఆత్మశుద్ధి కలిగి ఆరోగ్యంతో పాటూ,రోజువారి దినచర్యలు ఉల్లాసంగా,ఉత్సహంగా నిర్వహిస్తారాని ధర్మానుసారం నిత్యం చేసే సూర్యనమస్కారాలు శరీరాన్ని దృఢపరుస్తున్నట్లు తెలుపుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండ యోగసాధన చేయలని విద్యార్థులను ఉపాద్యాయులు ఆ మార్గం లో ప్రొత్సహించాలని కొరారు ..ఈ కార్యక్రమంలో ఉపాద్యాయబృందం తల్లిదండ్రులు గ్రామపెద్దలు యువకులు విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.బిజెపి ఆధ్వర్యంలో...మండలంలోని



గూడూరు గ్రామ పరిధిలో గల బీర్ల రెసిడెన్షియల్ స్కూల్లో యోగా దినోత్సవం వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని కొండమడుగు ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికె నాలెడ్జ్ సెంటర్

*భువనగిరి రూరల్ జూన్ 21 ప్రభాతవార్త:*

మహనీయుల చరిత్రలను భవిష్యత్ తరాలకు అందించడమే నాలెడ్జ్ సెంటర్ ధ్యేయం అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం బానోతు భాస్కర్ నాయక్ అధ్యక్షతన స్థానిక వెటర్నరీ శాఖ సమావేశ హాల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్సీ ఎస్టీ కమిషనర్ తో కలిసి పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మాట్లాడుతూ మహనీయుల సామాజిక ఉద్యమ స్పూర్తిని కొనసాగించాలని, పూలే, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ద్వారా భవిష్యత్ తరాలకు మంచి విజ్ఞానాన్ని అందించాలని కోరారు.చదువుతోనే ఉన్నత భవిష్యత్ ఉంటుందని



ప్రతీ ఒక్కరూ దినపత్రికలు చదవాలని దీనివల్ల విజ్ఞానం అందుతుందని అన్నారు.గౌతమ బుద్ధుడి కాలం నుండి జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం అయిందని, ప్రతీ పౌరుడికి సామాజిక స్పృహ ఉండాలని అది పుస్తక పఠనం ద్వారా సాధ్యమవుతుంది అన్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ఎస్ మల్లారెడ్డి. దళిత బహుజన ఫ్రెంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తీ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహా, నాగరం శంకర్, బట్టుపల్లి అనురాధ, స్వరూప, సురుపంగ శివలింగం, దొడ్డి యాదగిరి, బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం

*మోత్కూర్ జూన్ 21 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు దాతలు తోడ్పాటున అందించడం అభినందనీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి ్మ నరసింహ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో చదువుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ తోడ్పాటు అందిస్తున్నారని ఈ పాఠశాలలో సుదీర్ఘకాలం ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన కీర్తిశేషులు తాడూరు కృపాకర్ రెడ్డి జ్ఞాపకార్థం తాడూరు మనోరంజన్ రెడ్డి దాతగా సుమారు రెండున్నర లక్షలు ఇచ్చి ముఖద్వారం ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నిర్మాణ దాత మనోరంజన్ రెడ్డి ద్వారాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమంలో డాక్టర్ రామారావు అమ్మ బడి విద్య కమిటీ



చైర్మన్ ద బ్బటీ శైలజ గౌడ్ వివిధ పార్టీల నాయకులు పైళ్ల సోమిరెడ్డి గుండగోని రామచంద్రు మాజీ సర్పంచి బయ్యని పిచ్చయ్య బిజెపి నాయకులు కొంతం నాగార్జున రెడ్డి రెడ్ క్రాస్ ప్రతినిధులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి చేతరాశి అంజయ్య సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు దేవినేని అరవింద్ రాయుడు తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థికసహకారం..గత ఏప్రిల్ లో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన దేవినేని అర్చన కాటం శివాని ఎడ్ల అక్షయ శ్రీ పి రోషన్ నాగసాయి బి సుష్మ శ్రీ ఎన్ గణేష్ బుజలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం శివానికి డాక్టర్ రామారావు గారు ఒక్కొక్కరికి 5116 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు

## యశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*మోత్కూర్ జూన్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమానికి నిరంతరం కృషి చేసిన ప్రొఫైసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో. నీళ్ల నిధులు, ఉద్యోగాలు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి నాటి ఉద్యమకారు ఉద్యమ కారుడైన కెసిఆర్ కు వెన్నంటి తట్టిన బహుజన త్యాగశీలి జయశంకర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య,, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, స్థానిక నాయకులు ఎర్రబెల్లి స్వామి, బోడ భాస్కర్, బీసు భాషా గౌడ్, గనగాని నగేష్, బోడ నర్సయ్యపాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు గ్రామ స్థాయిలో విస్తరించాలి

భువనగిరి రూరల్ జూన్ 21 తర్వాత వార్త :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు గ్రామీణ ప్రాంతాలలో విస్తరించాలని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోనీ యువతను రక్తదానం చేయించడంలో ప్రోత్సహించాలని, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.యువతకు యోగ పై అవగాహన కల్పించాలి డిసిపి అక్షాంశ్ యాదవ్యోగా ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్య జీవనశైలికి అవసరమని డిసిపి అక్షాంశ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు, మానసిక ప్రశాంతతో జీవించవచ్చునని పేర్కొన్నారు. భారతదేశంలో ప్రారంభించిన యోగను నేడు ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులకు యువతకు యోగాపై అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో గ్రామీణ ప్రాంతాల యువతి, యువకులను భాగస్వామ్యం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల మహేందర్రెడ్డి, కోశాధికారి డి అంజయ్య, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి పురుషోత్తం రెడ్డి జిల్లా డైరెక్టర్లు డాక్టర్.శేక్.హమీద్ పాశ,కే ప్రభాకర్ రెడ్డి,ఎస్ ఎన్ చారి , ఎండి ఖలీల్ , జిల్లా కార్యదర్శి ఎస్పి ఉపేందర్ రావు,డివిజన్ కమిటీ సభ్యులు, ఐలేని రామిరెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు చింతా బాలయ్య, ఉప్పుల రవి, దుర్గం లక్ష్మణ్, మల్లేశం, భాస్కరరావు, గడ్డం శ్రీనివాస్,రెడ్ క్రాస్ జిల్లా పట్టణ ప్రతినిధులు, కందుల శ్రీనివాస్, కుకుటపు చంద్రశేఖర్, స్పందన,లావణ్య, వెంకాయమ్మ సిస్టర్,బండారు జయశ్రీ రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## యోగాతో అద్భుతమైన ప్రయోజనాలు

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త:*



ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళనలతో సతమతమవుతున్న విద్యార్థులకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని, యోగాతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఎన్ హెచ్ ఎ జెయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ కిరణ్ గోపాల్ వాస్కా పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. "ఒక భూమికి యోగ ఒక ఆరోగ్యం" వారం రోజులపాటు యోగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్, డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపర్డెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ జె అరోరా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్ పీ. వర్గీస్ మార్గదర్శకత్వంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ గోపాల్ వాస్కా మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక మానసిక ప్రయోజనాలతోపాటు ఐక్యత భావాన్ని పెంపొందించి స్థిరమైన జీవితాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ కమిటీ మోడల్ ఆఫీసర్ డాక్టర్ గవిన్ రావు ఎస్.కె, యోగా అదనపు నోడల్ ఆఫీసర్ డాక్టర్ వందన ఎస్, డీన్ రీసెర్చ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

*బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త:*



మండలంలోని రాఘవాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కు శనివారం ముగ్గుల పోసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి అర్హులైన నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాణి, నాయకులు రక్తిని కృష్ణ, అంబటి చంద్రయ్య, సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, బండారు వెంకటస్వామి, సిద్ధగోని యాదగిరి, నేలపట్ల పాండు, సిద్ధగోని పాండు, బుయ్య సంతోష్ గౌడ్, రవి గౌడ్, అజయ్ గౌడ్, మల్లేష్, గణేష్, తేజ, శివ పాల్గొన్నారు.

## గ్రంధాలయాల అభివృద్ధి కి కృషి చేస్తా

*భువనగిరి రూరల్ జూన్ 21 ప్రభాతవార్త:*

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణం లోని గ్రంధాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు యాదాద్రి భువనగిరి జిల్లా లోని అన్ని గ్రంథాలయ లకు మౌలిక వసతులు కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయం సెక్రటరీ సుదీర్ బాబు పాల్గున్నారు.



# యోగాతో అద్భుత ప్రయోజనాలు



**చండూరు రూరల్,21జూన్,ప్రభాతవార్త:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి బండారు యాదగిరి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ నిత్యజీవితంగా యోగాను భాగంగా చేసుకుంటే అద్భుతఫలితాలు ఉంటాయని, ఆరోగ్యంగాఉండటమేకాకుండా చదువుపై ఏక్రగత ఏర్పడుతుందని, తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. అదేవిదంగా యోగా ప్రాచీన భారతదేశంలో అభివృద్ధికి చేసిన ఒక ప్రక్రి అని, ఇదినేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అవలంభించడం మన భారత దేశానికి, మనకు గర్వకారణమని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాల, పాఠశాల పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కోటి, యోగా టీచర్ తులసి, ప్రాథమి, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మోడల్‌స్కూల్లో కిశోర బాలికలకు అవగాహన సదస్సు



**మర్రిగూడ,21జూన్,ప్రభాతవార్త:** మర్రిగూడ మోడల్‌స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ శిక్షణ శిభిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, ఎంపిడివో మునయ్య, ఎంఈవో శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, బాలల పరిరక్షణ విభాగం, ప్రొటెషన్ ఆఫీసర్ రాము, సబిత, డిఆర్ విప్లవ, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్ హాజరై బాలికలకు బాలికలకు పౌష్టికర ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కలిగించారు.

# ప్రధాన రహదారులను ఆక్రమిస్తే కఠిన చర్యలు



**కొండమల్లేపల్లి,21జూన్,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంలో రహదారులవెంట ట్రాఫిక్ సమస్య నియంత్రించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని పంచాయతీ సెక్రటరీ డాకునాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు వ్యాపారులు గ్రామపంచాయతీ సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రజలకు, వాహన దారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, రోడ్లపై ఎట్టి పరిస్థితుల్లో కూరగాయలు, టిఫిన్ సెంటర్‌లు, తోపుడుబండ్లు, మిర్చిబండ్లు, తదితర వ్యాపారాలు నిర్వహించకూడదని అన్నారు. వ్యాపారస్తులకు ఎంత మేరకు కేటాయించిన స్థలాలుఉన్నాయో వాటిలో మాత్రమే ఉపయోగించుకోవాలని, రోడ్లను ఆక్రమించి వాహనదారులకు, సామాన్యులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. ఈ విషయంపై పలుమార్లు చెప్పినప్పటికీ కొంతమంది వ్యాపారస్తులు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు సామాన్యులకు ఇబ్బందులు కలుగకుండా మార్కెట్‌లో ఉన్న గద్దెలను వినియోగించుకుంటూ రోడ్లపై అమ్మకాలు తగ్గించాలని కోరారు. పాడైపోయిన కూరగాయలను సైతం ఎక్కడపడితే అక్కడ వేయవద్దని, గ్రామపంచాయతీకి సంబంధించిన వాహనాల్లో వేయాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. వారివెంట గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మర్రిగూడ,21జూన్,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలతోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి నిత్యం యోగా చేయడంవల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. యోగాతో ప్రశాంతత, మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడతాయని, విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగవడమేకాకుండా, విద్యపై ఏకాగ్రత పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ యోగాభ్యాసన చేయాలని తెలిపారు. ఆసనం వేసి స్థిరంగా ఉండటంవల్ల శరీర అవయవాలకు మనసుకు మద్య సమన్వయం మెరుగుపడుతుందని అన్నారు. మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చా అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి ,గ్యార గోపాల్, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, బట్టు శేఖర్, గ్యార యాదగిరి, పగడాల నగేష్, చల్లం శంకర్, వడ్డేమాన్ సైదులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



**కొండమల్లేపల్లి,21జూన్,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల పరిధిలోగల ఎస్టీ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి పాల్గొని మాట్లాడు తూ బాలిక సాధికారత అనేది సమాజంలో బాలికల హక్కులు, అవకాశాలు, భివృద్ధికి సంబంధించిన అంశమని తెలిపారు. బాలికలు సాధికారతను సాధించడంకోసం సరైన విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశాలను ప్రభుత్వ కల్పిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం మన భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న తీవ్రమైన సమస్య బాల్యవివాహాలని, వాటివల్ల అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. గృహహింస, పేదరికం, లోప పోషణ, ఆర్థిక సమస్యలు, అభద్రతభావం, మానసిక సమస్యలు కలుగుతాయని అవగాహన కలిగించారు. ఈ సమస్యలను అధిగమించాలంటే బాలికలు సాధికారతవైపు దృష్టి సారించాలని, ఆ వైపుగా ఆలోచనా విధానాన్ని కలిగిఉన్నట్లయితే బాల్యవివాహాల సమస్య నిర్మూలించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ శారద, టీచర్లు కవిత, అనిత, పద్మప్రియ, కవిత, అనురాధ, హెల్ డిపార్ట్‌మెంట్ సిస్టర్స్, గురుకుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**కొండమల్లేపల్లి,21జూన్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ విధిగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మనిషి ఆరోగ్యంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని మండల వైద్యాధికారి డా. ఉషారాణి అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగాడేను ఘనంగా నిర్వహించారు. అనంతరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డా. అబ్దుల్ జబ్బార్ వైద్య సిబ్బందికి రోజువారి జీవితంలో యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రవచనాలపై శిక్షణ ఇచ్చారు. ప్రజలకు యోగావల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. యోగాసనాలు వేయడంద్వారా శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుగుణబాయి, హెల్త్ సూపర్వైజర్ రాణి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

## నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. జూన్ 21,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని

## యోగాతో.. ఆరోగ్యం... ఆనందం.



**. గరిడేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త** శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో, గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, గరిడేపల్లి లోని కస్తూర్బా పాఠశాలలో, ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో చిన్నగారకుంట తండ గ్రామంలో యోగా దినోత్సవం వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ యోగా మానవాళి శారీరక, మానసిక స్థితిని సరిచేస్తూ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. కొండయ్య గూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగ మాస్టర్ శివరామ ప్రసాద్ రకాల యోగ ఆసనాలను చేసి చూపించారు. ఆసనాల ఉపయోగాలను ఆయన వివరించారు. గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు యోగాను దైనందిన జీవితంలో భాగస్వామ్యంగా చేసుకోవాలని దీనిద్వారా విద్యార్థి మానసికంగా గణనీయంగా వృద్ధి చెందరమే గాక సర్వతో ముఖ అభివృద్ధి సాధించే అవకాశం ఏర్పడుతుందన్నారు. యోగ అనేది భారతీయుల జీవన విధానమని మన పూర్వీకులు నుండి వారసత్వంగా మనకు వచ్చిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఏపీవో సురేష్, ఎం సువర్ణ, డి నాగమణి, కనకయ్య, నరస కుమారి, ప్రసన్నకుమారి, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గోవిందు, రాజారావు, బాల సైదిరెడ్డి, వెంకటరెడ్డి, హైమావతి, సి ఆర్ పి లు రామకృష్ణ, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, ఉమా, మండలంలోని వివిధ గ్రామ కార్యదర్శిలు, మెసెంజర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

**గట్టుప్పల్,21జూన్,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా ఉపాసకులు రాపోలు సత్తయ్య పాల్గొని విద్యార్థులకు వివిద ఆసనాలు నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా మన ఆరోగ్యాన్ని మెరుగు పరిచే శక్తివంతమైన సాధన అని, దీన్ని నిత్యం సాధనంగా మలుచుకుంటే ఒత్తిడి తగ్గుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరవన్నారు. మంచి ఆలోచనతో శ్రద్ధగా జీవించేందకు యోగా మార్గదర్శిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిమ్మల లింగయ్య, ఉపాధ్యాయులు రావుల ఎల్లప్ప, చల్లమల్ల యాదగిరిరెడ్డి, కంపె దుర్గయ్య, భీమనపల్లి శంకర్, గంగనబోయిన మహేష్, బోయపల్లి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు యోగాసనాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

# మినీ స్టేడియంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

### కార్యక్రమ సభ స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎలా త్రిపాఠి ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్. ప్రభాతవార్త .జూన్ 21** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకరికల్ పర్యటనపై శనివారం ఆమె నకరేకల్ మినీ స్టేడియం లో ఏర్పాట్ల పై స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం తో కలిసి పర్య వేక్షించారు. సుమారు 3000 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యులు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు పంపిణీ చేయనున్న దృష్ట్యా ఈ కార్య క్రమానికి అవసరమైన వేదిక, టెంట్లు, షామియానా, తాగునీరు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. మంత్రి పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మంత్రి ఆదివారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు నకిరేకల్ చేరుకొని మినీ స్టేడియం లో నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్య క్రమానికి హాజరు అవుతారని, అనంతరం 2 గంటలకు నకిరేకల్ నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారని ఆమె తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి నకిరేకల్ పర్యటన దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులందరూ వారి వారి విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమ విజయ వంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, నకిరేకల్ తహ సిల్దార్ మున్సిపల్ కమిషనర్ ఉన్నారు

# ప్రాజెక్టులపై అవగాహనలేని సీఎం రేవంత్ రెడ్డి

### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, జూన్ 21, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గోదావరిపై 963 టీఎంసీల ప్రాజెక్టులకు రూపకల్పన జరిగిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ హైడ్రాలజీ క్లియరెన్స్ ఇవ్వడంతో పాటు వార్థా, తుమ్మిడిహట్టికి 20 టీఎంసీలు ఇచ్చేందుకు సూత్రపాయంగా అనుమతి ఇచ్చేందుకు ఒప్పుకుందన్నారు. గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీలు ఇచ్చి ఏపీ ఎన్ని టీఎంసీలైన దొచుకుపోవచ్చని ఎట్లా మాట్లాడుతా వని సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి బ్యాగులు గురించి తప్పా బేసిక్స్, బేసిన్స్ గురించి తెలవదన్నారు. దేవాదుల, బనకచర్ల ఎక్కడుందో తెలవని మూర్ఖుడని, బూతులు వాగినట్లు కాదని, నీళ్ల గురించి మాట్లాడాలన్నారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని అధికారులను అడగడంతో పాటు నల్లమల్ల తెలంగాణకే చెందుతదా అనడం బాధ్యత, అవగాహన లేని వ్యక్తి సీఎంగా ఉండడం దౌర్భాగ్యం అన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్లను ఆరు నెలల నుంచి కడుతూ కేంద్ర ఆర్థిక, జలశక్తి మంత్రులకు ఉత్తరాలు రాస్తూ వారిని కలుస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏం చేస్తున్నరని ప్రశ్నించారు. అవగాహన లేని మాటలు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల పరువు తీస్తుండని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహా, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు నోముల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్, శ్రీపాద రామకృష్ణ, పోగుల అంజయ్య, యర్కల మల్లేష్ గౌడ్, పోగుల నర్సింహ్మా, యర్కల శ్రీను, జిల్లా యాదయ్య పాల్గొన్నారు.

# నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్





**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త** : నిత్యం యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని రోజూవారి జీవితంలో యోగా సాధన భాగం కావాలని సౌమ్య విద్యామందిర్ పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలతో పాటు పలు పిరమిడ్ లు వేశారు. ఈ సంధర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా తోడ్పడు తుందని, ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఔషధంలా ఉపయోగ పడుతుందని అన్నారు. విద్యార్థి దశ నుంచే యోగాసాధన అలవర్చుకుంటే భవిష్యతలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు యోగాలో ముందుండాలని.. ప్రతిరోజు ఉదయం యోగా చేయడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న దేశవ్యాప్తంగా ఉత్సాహంగా యోగా దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా యోగా ఆసనాలు చేయవచ్చని, మనిషిలో ఏకాగ్రతతో పాటు మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు వివిధ రకాల రుగ్మతలను కూడా దూరం చేసేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, విజయలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లాల ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

*ప్రభాతవార్త శాలిగౌరారం జూన్ 21*

శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, యోగా గురువు దాసరి శంకర్, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు, యోగాసనాల యొక్క ఆవశ్యకత గురించి తెలియపరిచారు. శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క శారీరక,మానసిక దృఢత్వానికి యోగా ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని వివరించారు ఎన్సిసి విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.







# ఏకాగ్రతను సాధించే ఏకైక సాధనం

### "యోగా" నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ .ప్రభాతవార్త. జూన్ 21** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని స్టేడియం నందు నిర్వహించిన వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఆరోగ్యకరమైన జీవన శైలికి యోగా అమూల్య మైన సాధనమని., శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయంగా యోగా వెలుగొందుతొందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్. శ్రీనివాస్ .అమిత్ కుమార్ .ఆర్డీవో .మరియు మున్సిపల్ చైర్మన్. రజిత. శ్రీనివాస్ గౌడ్ ..తహసిల్దార్. జమీర్ హుస్సేన్ .ఎంపీడీవో. వెంకటయ్య. రాజు .దొడ్డయ్య. శ్రీనివాస్ గౌడ్ .తదితరులు పాల్గొన్నారు

# కంపు కొడుతున్న డ్రైనేజీ కాలువ

### పట్టించుకోని మున్సిపాలిటీ సిబ్బంది.....

### మూసి రోడ్డు రావాలంటే భయపడుతున్న కాలనీవాసులు....!!




**ప్రభాతవార్త నకిరేకల్ జూన్21** నకిరేకల్ మున్సిపాలిటీ మూసి రోడ్డు పరిధిలోని నిత్యం జన సమాచారం రద్దీగా ఉండే ప్రాంతం మూసి రోడ్డు. చేపల మార్కెట్, చికెన్ సెంటర్లు. పబ్లిక్ టాయిలెట్లు, మొత్తం డ్రైనేజీ వాటర్ తో పది రోజులుగా నిలిచిపోయి, దుర్వాసనతో వెదజల్లుతున్నది, మున్సిపాలిటీ వారు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు, గతంలో ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు అని కాలనీ వాసులు చెప్తున్నారు, వ్యాపారస్తులు దోమలు ఈగలతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు రోగాల బారినప్పుడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాపారస్తులు చెప్తున్నారు, తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది పై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు చెప్తున్నారు.

# ఇంటిపై వేలాడుతున్న కరెంటు వైర్లు

### నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు....!!



**ప్రభాతవార్త నకిరేకల్ జూన్21** నకిరేకల్ మూసి రోడ్డు పద్మశాలి కాలనీలో నెల రోజులుగా ఇంటిపై విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి, వర్షాకాలం రావడంతో విద్యుత్తు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియదు, ఇంటికి కరెంటు షాకు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కాలనీవాసులు చెప్తున్నారు, వర్షాకాలం రావడంతో వీచే గాలులకు గోడలకు తగులుతున్నాయని పలుమార్లు అధికారులకు సూచించడం జరిగింది, ఇటు కరెంటు అధికారులు మున్సిపాలిటీ యంత్రాంగం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, గత మూడు నెలలుగా పద్మశాలికాల్లో నిత్యం వెలుగుతున్నాయి వీధిలైట్లు, కరెంటు వృధా అవుతుందని కాలనీవాసులు చెప్తున్నారు, స్విచ్ ఆన్ ఆఫ్ చేసే విధంగా చూడాలని పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని చెప్తున్నారు, తక్షణమే స్పందించి అధికారిపై చర్యలు తీసుకోవాలని ఖాళీ వాసులు చెప్తున్నారు.

# యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ.**





**ప్రతినిధి .ప్రభాతవార్త జూన్ 21** 11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చుని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చుని అన్నారు. యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని, జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం , శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చుని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చుని అన్నారు. ప్రతినిత్యం వత్తిడులతో గడిపే ఉద్యోగులకు యోగ తప్పనిసరి అని, దీని ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చుని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ విన్యాసాలను ప్రదర్శించగా, కొంతమంది చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు. ఆర్డీవో అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సి ఈ ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన భవిత కేంద్రం అందర్నీ ఆకట్టుకునేలా ఉంది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ 21** శనివారం ఆమె ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించారు భవిత కేంద్రం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ఆకట్టుకునే విధంగా ఉందని అన్నారు . భవిత కేంద్రం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కాగా నల్గొండ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపట్టిన భవిత కేంద్రం ఆధునికీకరణ పనులు దాదాపు 90 శాతం పూర్తి కాగా, తక్కిన 10 శాతం పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ చెప్పారు. కేంద్రంలో ఉన్న విద్యార్థుల వివరాలను ఎంఈఓ అరుంధతి ద్వారా అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం 16 మంది ఉన్నారని, ఉపనియామకంపై నియమించబడిన ఉపాధ్యాయులు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సర్వే నిర్వహిస్తున్నారని, కేంద్రం ప్రారంభం నాటికి విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎంఈఓ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్త్రీ శక్తి భవన్ ను, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్, ఏపీఎం వినోద తదితరులు ఉన్నారు.

# రామగిరి ఉన్నత పాఠశాలకు సొంతభవనం నిర్మించాలి

**2వ రోజు సీపీఎం ప్రభుత్వ పాఠశాలలో సర్వే**



**నల్గొండ టౌన్ జూన్ 21, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలో 1952లో ప్రారంభమైన రామగిరి బాలుర ఉన్నత పాఠశాలకు నేటికీ సొంత భవనం లేకపోవడం విచారకరమని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు.శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల సర్వే రెండవ రోజు చర్లపల్లి, మర్రిగూడెం, పానగల్లు, పద్మా నగర్, రామగిరి ,బోయవాడ, గంధంవారి గూడెం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. ఎంతో చారిత్రిక నేపథ్యం కలిగిన, పెద్ద పెద్ద రాజకీయ నాయకులు చదివిన రామగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నేటికీ సొంత భవనం లేక అద్దె భవనంలో రేకుల రూములు, చెట్ల కింద మధ్యాహ్న భోజనం వంట దీనస్థితిలో ఉన్నదని అన్నారు. ఆర్య సమాజం మందిర్ వారి స్థలంలో అద్దే ప్రాతిపదిగిన నడుస్తున్న రామగిరి ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం స్థలం కేటాయించి అన్ని సదుపాయాలతో భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పద్మా నగర్ మిర్యాల కమలమ్మ వెంకటేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆటస్థలం, వంటగది లేదని అన్నారు. మర్రిగూడ లో మన ఊరు మనబడి పథకం ద్వారా నిర్మించిన భోజనశాల మధ్యంతరంగా ఆగిపోయిందని అందుకు సంబంధించిన బిల్లులు వెంటనే మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు. అనేక పాఠశాలలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లేకపోవడం ద్వారా విద్యాబోధన పర్యవేక్షణ తీవ్ర లోపం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ పై దృష్టి పెట్టి ఇన్చార్జి గా ఉన్న ఎంఈఓల స్థానంలో రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రావడానికి ప్రభుత్వం విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాల ప్రారంభ రోజు నాటికి పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు విద్యార్థులకు అందజేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పద్మనగర్ పాఠశాలకు డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను పంపాలని త ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కలాయిగూడెం లో గణితం సబ్జెక్టు టీచర్ ప్రధానోపాధ్యాయులుగా ఇన్చార్జి ఉన్నందున గణితం సబ్జెక్టు కు డిప్యూటేషన్ పైన టీచర్ ను నియమించాలని, కతాల్ గూడ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నందున అదనంగా రెండు తరగతి గదులు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు ప్రజలందరికీ ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, గౌరీదేవి మధుసూదన్, షేక్ జానీ, గంజి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 21** నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశానుసారం నాయకులు నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుర్రం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి, నిడమూరు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులునర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ శోభ, ఉన్న చిన్న వెంకటేశ్వర్లు, ఉన్న పెద్ద వెంకటేశ్వర్లు, చరక శ్రీను, రాములు, గుండా లింగయ్య, సతీష్, గిరి లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా పోలీసు కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**యోగా,ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ఆరోగ్యం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ. ప్రభాత వార్త. జూన్ 21** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో మిషన్ పరివర్తన్ యాంటీ డ్రగ్ వారోత్సవాలలో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై మాట్లాడుతూ ..యోగా అనేది పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం మని యోగా చేయడం ద్వారా మనసు,శరీరాన్ని ఏక దాటిపై తీసుకొని రావచ్చని అన్నారు.ముఖ్యంగా పోలీసు ఉద్యోగంలో యోగా ధ్యానం అనేది చాలా అవసరం 24 గంటలు విధినిర్వహణలో అనేక సమస్యలు ఎదురవుతాయని అలాంటపుడు మానసిక ప్రశాంతత కొరకు ప్రతి రోజు ఈ యోగా,ధ్యానం చేయడం ద్వారా ఆందోళన,వత్తిడి తగ్గి శరీరంలో నూతన ఉత్తేజాన్ని నింపుటకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు ఆర్.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకే ప్రజా పాలన

**ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేకపోవడంతో**

**ఓ వికలాంగుడి ఆవేదన**

**వికలాంగులకు 5!! కేటాయింపు కోసం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు**



**నల్గొండ రూరల్ జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇందిరమ్మ ఇండ్లలో పూర్తిగా ప్రభుత్వ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకునే ప్రభుత్వ అధికారులే బడుగు బలహీన వర్గాల ప్రజల బాధలను పట్టించు కోవడం లేదని గౌ: ముఖ్య మంత్రివర్యులు ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రత్యేకంగా మొదటి ప్రాధాన్యత కేటాయిస్తూ దానికి సంబంధించి జీవోను కూడా విడుదల చేయడం జరిగిందని అయినా ఎక్కడ కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క వికలాంగునికి కూడా లబ్ధి జరగడం లేదని నల్గొండ మండలం ఖాజీ రామారం గ్రామానికి చెందిన వికలాంగుడు మహ్మద్ లతీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి జీవోలను ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో తెలియదు వికలాంగులపై జాలితోనా లేక సానుభూతి తోన వికలాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయనిక లేక రాబోయే సర్పంచ్ ఎలక్షన్లలో వికలాంగుల ఓటు బ్యాంకు కోసమా ఇలాంటి జీవో ఉన్నదని అసలు ప్రభుత్వ అధికారులకు తెలుసా ఒకవేళ తెలిసే నిరక్ష్యంగా వహిస్తున్నారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వికలాంగుల బాధలు పట్టించు కునే నాధుడే కరువైన గ్రామంలో కార్యదర్శిని మొదలుకొని ఎంపీడీవో కలెక్టర్ గారితో కూడా ఇట్టి విషయంపై కలవడం జరిగిందని అయినా వికలాంగుల పరిస్థితి ప్రస్తుత ప్రభుత్వంలో ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ స్థితిలో రాష్ట్ర వికలాంగులు ఉన్నారని అన్నారు. ఇకనైనా మేలుకొని ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు వికలాంగుల చిన్న చూపు చూడకుండా వారికి కూడా ప్రజా పాలనలో అన్ని రకాల పథకాలలో అవకాశం కల్పించాలని అటు ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తు అట్టి ప్రభుత్వ అధికారులపై తక్షణమే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*తుర్కపల్లి ,జూన్ 21 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం బద్దు తండా గ్రామపంచాయతీ పరిధిలోని తుల్చ తండాకు చెందిన గుగులోతు చప్లి మృతి చెందడంతో ఆమె కుటుంబానికి మాజీ సర్పంచ్ గుగులోతు సురేష్ నాయక్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి పాఠశాలల సమీక్ష సమావేశం

*గిరిడేపల్లి,జూన్ 21, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండల స్థాయి పాఠశాలల సమీక్ష సమావేశం శనివారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చ త్రు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్ఎల్ న్/ ఎల్ ఐపి ప్రకారం బోధన జరగాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన గుణాత్మకమైనటువంటి విద్య అందించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం పాఠ్యపుస్తకం,ఏకరూపా దుస్తులను,నోటు పుస్తకములను అన్ని పాఠశాలలకు అందజేయడం జరిగిందన్నారు.అన్ని పాఠశాలల్లో న్యూ ఎన్రోల్మెంట్ సంఖ్య పెరిగింది కాబట్టి దానికి అనుగుణంగా విద్యను అందించటానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం సువర్ణ,డి నాగమణ,కనకయ్య నరసకుమారి,ప్రసన్న కుమారి, పిచ్చయ్య,వెంకటేశ్వర్లు, గోవిందు,రాజారావు,బాల సైదిరెడ్డి,వెంకట్ రెడ్డి, హైమావతి సిఆర్పిలు రామకృష్ణ అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు,ఉమా,మెసెంజర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్....

*. భువనగిరి, జూన్ 21 ప్రభాతవార*

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఈ నెల 23న ఛలో రాజ్ భవన్ ముట్టడి పోస్టర్ ను యాదగిరిగుట్టలోవిడుదల చేసారు. సంఘం జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర్ఖంగా మావోయిస్టులను, గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. చత్తీస్ ఘడ్ అడవుల్లో కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉండే బొగ్గు, ఇనుము,సున్నపురాయి, డోల మైట్, బాక్సైట్ ఖనిజ సంపాదనంతా ధారాదత్తం చేయడానికి ఆటంకంగా ఉన్నది, కాబట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు.

కార్పొరేట్ దోపిడీని వ్యతిరేకిస్తున్న ఆదివాసీ సమాజానికి అండగా ఉన్న విప్లవోద్యమాన్ని నిర్మూలించడం ద్వారానే పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడగలమన్న భావనతో మోడీ ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతున్నా ఖాతరు చేయని కేంద్ర ప్రభుత్వం యుద్ధ బీభత్సాన్ని సృష్టిస్తున్నదన్నారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని, కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించినా ప్రభుత్వం మాత్రం తుపాకీతోనే పరిష్కరిస్తామనడం అమాన వీయం అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని, ఆదివాసులదీ, ప్రజలదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చల ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావర ణానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కంబాల వెంకటేష్ పేరబోయిన బంగారు,గోపగాని రాజు అనంతుల నర్సింహ్మ, పాకలపాటి రాజు,కంబాల రాజు,సంగి అరవింద్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

భువనగిరి రూరల్ జూన్ 21 ప్రభాతవార్త :తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జీవితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అంకితం ఇవ్వడం జరిగిందని,అతను ప్రొఫెసర్ గా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి దశనుండే ఎంతో మందిని ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర పోరాటం కోసం ప్రోత్సహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసిన సమయంలో ఉద్యమాలతోనే రాష్ట్రం సాధించాలని కెసిఆర్ ను ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలక పాత్ర వహించడం జరిగిందని గుర్తు చేశారు.దురదృష్టవశాత్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే కొద్ది కాలం ముందే మరణించడం జరిగిందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ, ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, అజీముద్దీన్, ఇస్మాయిల్, ముజీబ్ శివకుమార్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరి సంకల్పసిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహాద్భుతం..

### .. మూలవిరాట్టు కిరీటం నుండి పాదాల వరకు తాకిన సూర్యకిరణాలు

*రాజాపేట, జూన్ 21 ప్రభాతవార్త*

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం జ్యేష్ఠ మాసంలో విశేషమైన కట్టెకోల ఏకాదశి శనివారం రాజపేట మండలం రేణికుంట శివారులోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మహాద్భుతం నెలకొంది. వేకువ జామున అర్చక స్వాములు శ్రీ స్వామివారికి నిత్య కైంకర్యంలో విశేష పూజలు నిర్వహిస్తున్న సమయంలో భక్తజనులు శ్రీ స్వామివారి దర్శనం చేసుకుంటున్న సందర్భంలో సుమారు 6: 30 గంటల సమయం లో సూర్యకిరణాలు మూలవిరాట్టర్ శ్రీ స్వామివారి కిరీటం పై తాకుతూ క్రమేన పాదాల వద్దకు చేరుకున్నాయి. ఇట్టి సూర్యకిరణాల వెలుతురు సుమారు మూడు నిమిషములకు పైగా శ్రీ స్వామివారిని ప్రత్యేకంగా తాకడంతో ఆ సమయంలో ఆలయంలో ఉన్న భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న సమీపంలోని భక్తజనులు అధిక



సంఖ్యలో హుటాహుటిన తరలివచ్చి ఇట్టి అద్భుతాన్ని కనులారా తిలకించి శ్రీ స్వామివారి నామస్మరణ చేస్తూ పులకించిపోయారు. అర్చకులు, ఆలయ నిర్వాహకులు, ట్రస్ట్ సభ్యులు ఎంతో ఆనందానికి లోనయ్యారు. గతంలో పలు సంఘటనలతో పాటు శ్రీ స్వామివారిని సూర్యకిరణాలు తాకడం లాంటి మహిమగల కార్యక్రమాలు ఆలయంలో జరగడం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహిమకు, నెలవు కు తార్కానమని నిర్వాహకులు ఆలయ ట్రస్ట్ సభ్యులు భక్తులు చెప్పారు. ఆలయ ముఖమంటపంతో పాటు గర్భాలయం ఆ సమయంలో వెలుతురు లేకుండా ఉండడం కేవలం శ్రీ స్వామి వారి పైనే సూర్యకిరణాలు పడడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇట్టి అద్భుత, మహిమ గల ఘట్టంలో పాల్గొన్న భక్తులు తమ సెల్ ఫోన్లలో వీడియోలు, ఫోటోల ద్వారా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వేలాది మంది భక్తులు దర్శించుకుని ఆనందం వ్యక్తం చేశారు. మరికొందరు భక్తులు నేరుగా ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారి దర్శనం చేసుకొని ఆనందపడ్డారు. ఇదే విశ్వావసు నామ సంవత్సరంలో మరో మారు శ్రీ స్వామివారిని సూర్య కిరణాలు ఈవిధంగానే తాకనున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు చెప్పారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు....





*కోదాడ జూన్ 21 ప్రభాతవార్త:*

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను శనివారం పట్టణంలో పలు సంఘాలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. సన్రైజ్ వెస్ట్ జోన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... నిత్య జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని పట్టణ ప్రముఖ వైద్యులు,సన్రైజ్ వెస్ట్ జోన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎటుపూరి రామారావు తెలిపారు. పట్టణంలోని బైపాస్ గ్రౌండ్ నందు వైద్యులతో కలిసి యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అనేక దీర్ఘకాలిక వ్యాధులనుండి బయటపడతామని, ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దివ్య ఔషధంలా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు మేకల రాజారావు 25 రకాల యోగాసనాలు వేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఇవన్టి ప్రసాద్, కొత్త మాసు జనార్దన్, అంకతి మధుసూదన్, షాకీర్ పాషా, రిటైర్డ్ టీచర్ సట్టు నాగేశ్వరరావు, వీరయ్య, గద్దె రఘు, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, గద్దె వెంకటేశ్వరరావు, అనురాధ, లావణ్య, మీనాక్షి , మేకల రాజారావు, షేక్ రహీం, పత్తిపాక జనార్ధన్, కట్ట సతీష్, గురు స్వామి, రంగాచారి తదితరులు పాల్గొన్నారు. పెన్షనర్స్ భవన్ లో .... ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని యోగా గురువు వేనేపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు.నేటి పోటీ ప్రపంచంలో ఉరుకుల, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఒత్తిడిని అధిగమించడానికి,శారీరక ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రతిరోజు ఒక గంట యోగాకు కేటాయిస్తే శారీరక,మానసిక ఆందోళనలు తగ్గి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.అనంతరం యోగా గురువు వివిధ ఆసనాలు చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో బొల్లు రాంబాబు, కాంపాటి నరసయ్య, పందిరి రఘు వర ప్రసాద్, భ్రమరాంబ, మంగతాయారు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...... యోగ మనిషి జీవనంలో భాగం కావాలని, అది అనేక మార్పులకు నాంది అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ డే సందర్భంగా కోదాడ కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి తగ్గించి,శారీరక,మానసిక ప్రశాంతత ను పొందాలంటే యోగ ఒక చక్కటి మార్గమని ఆయన అన్నారు. యోగ మరియు ఆసనాల ద్వారా శరీరంలో ప్రతి అవయవం కదిలి శరీరం, మనస్సు ను శుద్ధి అవుతుందని అందరూ ముఖ్యంగా న్యాయవాదులు తమ వృత్తి ఒత్తిడి లో యోగ వారికి మంచి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్. సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు . లక్ష్మీ నారాయణ రెడ్డి,కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, న్యాయవాదులు సిలివేరు వెంకటేశ్వర్లు,గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,తమ్మినేని హనుమంత రావు, యశ్వంత్,రహీం,హుస్సేన్,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సీసీ రెడ్డి విద్యా నిలయంలో....... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోదాడ సి సి రెడ్డి స్కూల్ నందు ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో కోదాడ రూరల్ సర్కిల్ సిబ్బందితో కలిసి కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి గారు పాల్గొని యోగా చేశారు. నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడిని తట్టుకోవటం కోసం యోగా చేయాలని సిబ్బందికి తెలిపారు. మనసును నిశ్చలంగా ఉంచడంలో, మానసిక ఆరోగ్యం కల్పించడంలో యోగా చాలా తోడ్పాటు అవుతుందన్నారు. దృఢమైన సమాజం నిర్మాణంలో పోలీసు భాగం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సి। రజిత రెడ్డి, రూరల్ సర్కిల్ ఎస్సైలు అనిల్ రెడ్డి, పరమేష్, నవీన్, సందీప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరుకల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ కు వినతి

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త*

దాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ పర్యటన సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ సమస్యల పైన సమీక్ష సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు జిల్లా శంకర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుతాడి సురేష్ ఎరుకల సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

స్వయం సహాయక సభ్యుల ఆర్థిక పరి పుష్టి, జీవనోపాదుల పెంపు, స్వయం ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహిస్తున్ననూతన గ్రామ సంఘాల పదాధికారుల రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సిఐఎఫ్, అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యత, ఏకరూప దుస్తుల కుట్టడం, రుణ ప్రమాద బీమా లపై పదాధికారులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల రుణాలు పొందడం, వాటిని సక్రమంగా క్రమం తప్పకుండా చెల్లించడం ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీని పొందడం వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అదే విధంగా మహిళలు సామాజిక బాధ్యత తో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, అక్షరాస్యత తది తర సమాజ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను చైతన్యపరిచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం, సురేంద్రనాథ్ బెనర్జీ, ఏపిఎం ఎస్.అశోక్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గండమల్ల నాగలక్ష్మి ,సెర్ప్ సిఆర్పి లు ఎం. తిరుమల, సుమతి, సీసీలు దేవి సింగ్, హేమ నాయక్, మురళి, సిబ్బంది అలివేలు తదితరులు పాల్గొన్నారు






## పది ఫలితాల్లో మండల టాపర్ గా శంకర్

త్రిపురారం.ప్రభాతవార్త.



పదవ తరగతి20242025 విద్యా సంవత్సరం పునః పరిశీలన అనంతరం మండల కేంద్రంలోని ఆల్వా ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు చెందిన రాగం శంకర్( హాల్ టికెట్ నెంబర్ 2529115537)561/600 మార్కులతో మండల టాపర్ గా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ సలీం తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అధ్యాపక బృందం అందించిన ప్రోత్సాహం, పాఠశాల కరస్పాండెంట్ ఫాతిమా ఉన్నీసా బే గం వెన్నుతట్టి అందించిన సహకారంతో కృషి, పట్టుదల, అభ్యసన ఫలితంగా ఈ మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఫలితాలు ఏదైనా నెంబర్ వన్ ర్యాంకు ఖిఖిఆల్వాఖిఖిదే అనే విషయాన్ని మరోసారి శంకర్ సాధించిన మార్కులతో రుజువైందని తెలిపారు. ఈ ఫలితాల స్ఫూర్తితో శంకర్ ఉన్నత విద్యలో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులను ఆంగ్లమాధ్యం వైపు నడిపించి ప్రత్యేక ప్రణాళికతో, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధను వారిని తీర్చిదిద్దడంలో తాము ముందుంటామన్నారు. అనంతరం టాపర్ శంకర్ ను పలువురు అభినందించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

త్రిపురారం. ప్రభాతవార్త.

యోగాసనాలతో క్రమశిక్షణ, శారీరక, మానసికాభివృద్ధి సాధించి యోగ్యత గల యోగులుగా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు ని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్స వ సందర్భంగా శనివారం కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన యోగాసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రస్తుత సమాజంలో వ్యక్తులు మానసిక, శారీరక ఒత్తిడిలనుజయించేందు కు దైనం దిన కార్యక్రమాలలో ఒక భాగం కావాలన్నారు. అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయునీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కైగూరి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసన కార్యక్రమంలో సిబ్బంది పలు భంగిమల్లో శీర్షాసనం, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు తదితరములు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న పలు మానసిక,శారీరక ఒత్తిడి లను తట్టుకునేందుకు అవసరమైన మానసిక ప్రశాంతతను చేకూర్చడంతో పాటు ప్రశాంతమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు యోగా దోహ దపడుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపల్ మల్లి కంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్స్ బొంగరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## రామాలయంలో ధ్వజస్తంభ ఏర్పాటు

మాడుగులపల్లి, జూన్ 21ప్రభాత వార్త



మండలంలోని, కల్వలపాలెం గ్రామ రామాలయంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామాలయంలో పూజ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం, భక్తులకు అన్నదాన చేసిన పానుగోటి చొక్కారావు, గడ్డమీది క్రిష్ణ యాదయ్య, కదారి నాగరాజు యాదవ్, ఉప్పునూతల నాగరాజు యాదవ్, గడ్డమీది సైదులు, గడ్డమీది శ్రీకాంత్ , నాంపల్లి రంగయ్య,గడ్డమీది సైదులు, కొమ్ము నాగరాజు యాదవ్, దాసరి నవీన్ యాదవ్ లు,తమ్మి నవీన్,కార్యక్రమం లో గ్రామస్తులు రామగిరి జానకి రామా రావు, నాంపల్లి సైదులు,రామగిరి నాగేశ్వర్ చింత కాయల సతీష్, జలగం క్రిష్ణయ్య, గుంజ సంపత్ రావు కేసాని పూర్ణయ్య, నాంపల్లి జక్కా రావు తదితరులున్నారు

# 5 టిపిఆర్. జయశంకర్ సార్ స్ఫూర్తితో పని చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంత కర్త, స్వరాష్ట్ర స్వప్నికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్ఫూర్తితో అందరూ పని చేయాలని తెలంగాణ మలి ఉద్యమకారుడు, బీఆరెస మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే స్థూల జాతీయోత్పత్తి, సమ్మిళిత అభివృద్ధి లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి కోడి రె క్క రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ.... మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సుమారు రూ 5000/ విలువగల ఉచిత ఆంగ్ల నిఘంటువులు, పెన్నులు, స్టేషనరీ వస్తువులను ఎంఈఓ రామావత్ రవి నాయక్ తో కలిసి నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమమే పట్టు సాధించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని, వారు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, మధుసూదన్, దయాకర్, మల్లారెడ్డి, గ్రామస్తులు బిస్మిల్లా ు ఉన్నారు.



# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం ఘనంగా యోగా దినోత్సవం

మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త

నిత్యం యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం సంభవిస్తుందని తుంగపాడ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.రంజిత అన్నారు.శనివారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరగడంతో పాటు, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో చురుకుగావిద్యార్థులు ఉంటారన్నారు. చిన్నతనం నుండే యోగా సాధన చేయడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో ఉంటాయన్నారు. విదార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఆసనాలు వేశారు. అనంతరం అనంతరం విద్యార్థినిలకు యోగా పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షమీమ్, లీలా, విజయలక్ష్మి, వెంకటాచారి, కోటయ్యయాదవ్, సైదులు, జగన్, రవి, విద్యాసాగర్, రవీంద్రతదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అడవిదేవులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో శనివారం యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు నసీమునిసాబేగం,ఉపాధ్యాయురాలు శారదాదేవిలు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసం కోసం యోగా అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని,దానిని అందరు పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. మానసిక ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు.అదే విధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, దయాకర్రెడ్డి,అజ్మత్ఖాన్, నల్లమేకల వెంకయ్యముదిరాజ్, సైదులు, శ్రీనివాస్, శ్రీదేవి, పద్మావతి, సునీత, గిరిజ, శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ జె.వెంకటరెడ్డి, ఎంపిడిఓ శేషగిరిశర్మ, డిఎల్పిఓ రాఘవరావు, మండల విద్యాధికారి బాలునాయక్,ఎంపిఓ మాతంగి రమేష్, పిడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి విజయ్,



# వికలాంగులకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలి

*గరిడేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. గరిడేపల్లి లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన కోరారు. వికలాంగులకు ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించకుండా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే గరిడేపల్లి గడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీని అంతం చేసేలా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిన



తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఎన్నికల ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా ఎన్నికల కోసం ముందుకెళ్లడం వికలాంగుల సమాజాన్ని మోసం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్ 6000 పెంచాలని, వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తే వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. వికలాంగుల సంఘం నల్గొండ జిల్లా ఇన్చార్జి కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, మండల వికలాంగుల సంఘం మహిళ అధ్యక్షురాలు నాగమణి, సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వనజ తదితరులు పాల్గొన్నారు

విజయలక్ష్మి మృతి బాధాకరం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ నాయక్గరిడేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త : విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు. మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కోడి వెంకటేశ్వర్లు భార్య కోడి విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఆమె పార్థివ దేహం పై పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కి వారి కుటుంబం అండగా ఉందని ఆమె చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కీతవారిగూడెం గ్రామ మాజీ సర్పంచులు సంకబుడ్డి నరసయ్య, కీత రామారావు, బీసీ సెల్ నాయకులు పోలంపల్లి ఆనంద్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు యాదవ్, జగ్గు నాయక్, మరియు గ్రామస్తులు పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు

## యోగాతో మానసిక ఉల్లాసం

*హుజూర్‌నగర్ రూరల్, జూన్21, ప్రభాతవార్త:*



విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసికంగా ఉల్లాసంగా ఉంటారని ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థకు చెందిన యోగా గురువు నాగరాజు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో యోగ చేయించి, యోగా ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయటం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని, చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని వివరించాయ్ఖు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానం గోవర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తంరావు, సోమశేఖర్, లింగయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలునికి సహస్రనామ ఫల పుష్పార్చన

*హుజూర్‌నగర్ రూరల్, జూన్ 21, ప్రభాతవార్త:*



బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శాల్మలి కంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయం లో బహుళ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి సహస్రనామ ఫల పుష్పార్చన శనివారం వైభవంగా నిర్వహించారు. కోదాడ పట్టణానికి చెందిన గాలి శ్రీనివాస్, సీతారావమ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు .అర్చన అనంతరం భక్తులకు తీర్థాప్రసారాలు అందజేశారు. తదుపరి ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు వారి తల్లిదండ్రులు మల్లికార్జున్, నాగమాంబల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్, కోలా కృష్ణప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, ఎ౹ానుమంతరావు, మేరిగ కవిత, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, వెంకటనారాయణ, కొత్త ప్రవీణ్‌కుమార్, శంబిరెడ్డి, భక్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త పై అవగాహన ర్యాలీ

*నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 20వ రోజు శనివారం1,8 వార్డులలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విదానం, ఎరువు తయారీ విధానం డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఇంటి ఇంటి కి తిరిగి డెంగ్యూ, మలేరియా పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు ,మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా, నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు ,జరిగినది. నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు కు మెప్మా ఆర్పీలు సర్వే చేశారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు యోగా పై అవగాహన కల్పించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘ సభ్యులు, పాల్గొన్నారు

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



*గరిడేపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :*

వచ్చేనెల తొమ్మిదవ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ కోరారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆశా వర్కర్లలో జరిగిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు చట్టాలుగా క్రెడికరించి వాటి అమలు కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ నాలుగు చట్టాల అమలు అయితే కార్మికుల జీవన ప్రమాణాలు ఇబ్బందులుగా మారుతాయి అని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26,000 వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు కుమ్ముకాస్తూ కార్మిక వర్గాలపై భారం మోపుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా వచ్చేనెల జూలై 9 వ తేదీన కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవాని, సైదమ్మ, పోలేపల్లి వంశీ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జయశంకర్ వర్ధంతి

*నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త*



తెలంగాణ సాధన పోరాట స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ సభ్యులు బత్తిని శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చందమళ్ల నవీన్, మచ్చ సందీప్, నల్లగొండ లింగయ్య, చింతలచెరువు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## లైసెన్స్ లేకుండా ఎరువులు విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



*నేరేడుచర్లజూన్ 21 ప్రభాతవార్త*

లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని జయలక్ష్మీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని అకస్మికంగా తనిఖీ చేసి విత్తనాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు లేకుండా ఫెర్టిలైజర్స్ వ్యాపారం చేస్తే వారిపైన చర్యలు తీసుకుంటామని, తక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు దొరుకుతున్నాయని లైసెన్సు లేని వారి వద్ద నుంచి కొనుగోలు చెయ్యవద్దని రైతులకు సూచించారు. దుకాణ యజమానులు కూడా తమకు వచ్చిన స్టాక్, అమ్మక వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు తప్పని సరిగా రసీదు తీసుకోని భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జావిద్ దుకాణ యజమాని పోలా విశ్వనాధం తదితరులు ఉన్నారు

## ఉత్సాహంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



*నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త*

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నేరేడుచర్ల మండల, పట్టణ వ్యాప్తంగా అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శిశుమందిర్. ప్రగతి విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ ఆసనాలు వేశారు. శిశుమందిర్ స్కూల్ వద్ద యోగా శిక్షకులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో బారీ స్థాయిలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొని యోగా చేశారు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలన్నారు. యోగా అనేక రోగాలను నయం చేస్తుందన్నారు. కార్యక్రమాలలో వాసవి, వనితా క్లబ్, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ వాహిని, ఆర్యసమాజ్ వంటి వివిద సామాజిక, సాసంస్కృతిక సంస్థల సభ్యులతో పాటు వివిద రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ పుర ప్రముకులు, పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి ,జూన్ 21 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, యోగ శిక్షకులు, జిల్లా బౌద్ధిక్ ప్రముఖ బూడిద మచ్చగిరి లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈరోజు యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతిరోజు యోగా ఒక గంట చేయడం వల్ల ఎటువంటి వ్యాధులు, హార్ట్ ఎటాక్, పక్షవాతం, శ్వాసకోస సమస్యలు మన దరి చేరవన్నారు. ప్రతిరోజు అందరూ యోగ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సైదులు, ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీ మ్మనారాయణ, బానోతు శత్రు నాయక్, డొంకని రాజు గౌడ్,, బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్ ,బానోతు శంకర్ నాయక్ ,మేకల పాండు యాదవ్, ఏడుముల మహేందర్, కూరెళ్ళ సందీప్ చారి ,ఎలగల భాను ప్రసాద్, కందుకూరి వేణు, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, మాలోతు



నరేందర్ నాయక్, బాల ఆదిత్య, ఒగ్గు శివప్రసాద్, శ్రీధర్, జూకోటి విష్ణు, బర్మ అనిల్, డాక్టర్ ప్రకాష్ నాయక్, భాను, శివ ,లోకేష్ ,భరత్ పాల్గొన్నారుజెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో. …….. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పతాంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగా అని, ప్రతిరోజు యోగా అభ్యాసం చేసినట్లయితే ఉన్నత వ్యక్తిత్వ నిర్మాణం జరిగి శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొంది తద్వారా ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు. వ్యాధి రహిత భారతదేశం తయారు కావాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఇంత గొప్పదైన యోగా కేవలం భారతీయులకే పరిమితం కావద్దని, ఇది విశ్వవ్యాప్తం కావాలన్న సంకల్పంతో 2015లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం పగటి సమయం అధికంగా ఉండే జూన్ 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించి ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమోళి, ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్రావు, దేసా శ్రీనివాసాచారి ,పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ ,దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుగుల సుజాత, శ్రీరామ్ బట్ల మాధురి, బాసెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్షి మ్మ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఏకాగ్రత

*.ఆలేరు జూన్ 21 ప్రభాతవా ర్త*

యోగతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఏకాగ్రత పెంపొందుతాయని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ స్వప్న రాథోడ్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శనివారం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో సిబ్బందితో యోగ లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ.యోగ అనేది వ్యక్తిగత చైతన్యాన్ని సార్వత్రిక చైతన్యంతో ఏకం చేసే సా ధన అని తెలిపారు. యోగా శరీరానికే కాకుండా మనస్సు, ఆత్మ కూమేలు చేస్తుందని, శారీరక మానసిక ఆరోగ్య సమతుల్యతను మెరుగుపరుస్తుందని,యోగా ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుం ద ని, అలాగే ఏకాగ్రతను,ఆధ్యాత్మికతను పెంపొందిస్తుం దని, తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రామ్ కోటేశ్వర్ రావు,డాక్టర్ పారిజాతం,జూనియర్ అసిస్టెంట్ గణేష్,హెడ్ నర్స్ ఊర్మిళ,మంజుల,ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మణ్,డైలాసిస్ కాటం రాజు, చిన్నం స్వామి,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చిన్మయానంద స్వామీజీ 21వ, వార్షికోత్సవం

*రాజాపేట, జూన్ 21 ప్రభాతవా ర్త*



పొట్టిమర్రి ఆశ్రమం కాల్వపల్లి నది తీరం నందు శనివారం ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని శ్రీశ్రీశ్రీ పరమహంస పరివా)జికాచార్య చిన్మయానంద యోగేశ్వరుల వారి 21వ, వార్షికోత్సవం ఆరాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆ అఖండ దీపారాధన, గీతా పారాయణం, ప్రధమ షట్కము స్వాములచే జరిగి0ధి. సర్వతో భద్ర మండలి పూజా గీతా హవనం సాధువులు మహాత్ములచే సత్సంగ ప్రవచనం శ్రీమద్భవద్గీత యాగము హరే రామ నామ సంకీర్తన అన్న ప్రసాద వితరణ, రాత్రి గురుపూజ,శ్రీచిన్మయానంద స్వామి గురుపాదుకపూజ చిన్మయానంద స్వామి శిష్యులు భక్త బృందం చే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు కాల్వ పెల్లి, గౌరాయపల్లి, రఘునాథపురం, బసంతపురం పాటు వివిధ గ్రామాల నుంచి హాజరైన స్వామి శిష్య బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

*మోటకొండూర్ జూన్ 21 ప్రభాతవార్త*



చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు యోగ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు యోగ ధ్యానాలను ప్రముఖ యోగా గురువు సురేష్ విద్యార్థులకు ప్రతి నెల మూడవ శనివారం నో బ్యాగ్ డే లో భాగంగా విద్యార్థులచే బాలసభ నిర్వహించారు. ఉపన్యాసాలు పొడుపు కథలు మరియు స్కిట్స్ ప్రదర్శించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మానసిక శారీరక ఒత్తిళ్లను యోగా దూరం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలియజేశారు. కాగా మండలంలో ని వివిద గ్రామాలలో ఉపాది హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడి కార్యకర్తలు యోగా డే సందర్భంగా యోగాసానాలు వేసి ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమాలలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నేషనల్ పంచాయతీ అవార్డ్స్ పై అవగాహన



*రాజాపేట, జూన్ 21 ప్రభాతవా ర్త*

రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల అధ్యక్షతన నేషనల్ పంచాయతీ అవార్డ్స్ అవగాహన సమావేశం లైన్ డిపార్ట్మెంట్స్ సివిల్ సప్లై, పంచాయతీరాజ్ , విద్యాశాఖ, గృహ నిర్మాణ శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, పోలీస్ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ , ఇందిరా కాంతి పథకం శాఖ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆరోగ్యశాఖ ల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు,గ్రామ అభివృద్ధి నిర్వహణ, గ్రామాలలో సీజనల్ వ్యాధులు అంశాలపై చర్చించారు. సీజనల్ వ్యాదులు రాకుండా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని, మురికి కాలువలలో, వాటర్ ట్యాంకులలో బ్లీచింగ్ వేయాలని, గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక అధికారి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు శేరి వెంకటేశ్వర్ రెడ్డి , మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ , మండల విద్యాధికారి చందా రమేష్ , ఐసిడిఎస్ సిడిపిఓ స్వరాజ్యం, ఎస్సై అనిల్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ , ఆర్. డబ్ల్యూ. ఎస్. ఏఈ వెంకటరమణ , హౌసింగ్ ఏఈ ముత్యాలు, ఎ. పి. ఓ. కరుణాకర్ , ఏ.ఇ.వో. ఆంజనేయులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీల కార్యదర్శులు, పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త



## హరే రామ నామజపంతో నగర సంకీర్త

*రాజాపేట, జూన్ 21 ప్రభాతవా ర్త*

ఆలయాలు దర్శించుకుంటూ నగర ప్రధాన వీధులలో హరే రామ నామ జపంతో రాజపేట మండల కేంద్రంలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో శనివారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. మర్కుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తన జరిగింది. శివాలయము, భక్త మార్కండేయ స్వామి వారి ఆలయము, సంగమేశ్వరాలయము, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, పుట్ట హనుమాన్, అభయాంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం లను దర్శించుకొని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు గోత్రనామార్చనలు నిర్వహించారు. భావానందాష్టకాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో గౌటే బాలరాజు, ఎక్కలదేవి సోమరాజు బిర్రు శ్రీనివాసులు, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం, జ్ఞాన శక్తి వృద్ధికి దోహదం యోగ





*రాజాపేట జూన్ 21 ప్రభాతవార్త*

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రాజపేట మండలంలోని అన్ని పాఠశాలల్లో పలుచోట్ల యోగ కార్యక్రమాన్ని చేపట్టారు. 35 సంవత్సరాల క్రితం దశాబ్దన్నర కాలం పాటు యోగ కొనసాగిన రాజపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ సమీపంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం కార్యక్రమం నిర్వహించారు. అప్పటి కాలంలో యోగా నేర్పిన రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, భూషణమైన రాజ మల్లయ్య సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపి చేనేత శాలువాలతో సత్కరించారు. రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ యోగ యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు గొట్టిపాముల వెంకటేశం ధ్యానం శిక్షణ ఇస్తూ ప్రాముఖ్యతను తెలియజేశారు. 40 సంవత్సరాలకు పైగా ప్రతిరోజు వేకువజామున యోగా చేస్తున్న కొత్తకొండ రంగారావు యోగాసనాలు చేసి కలిగే లాభాలను ప్రయోజనాలు వివరించారు., ఈ సందర్భంగా ఆ ముగ్గురిని చేనేత శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. నిర్వాహకులు దాచేపల్లి రాజు, మేకల రమేష్, గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాసులు, శంకర్, బీరయ్య మెండు భగవాన్ రెడ్డి, అంకతి భాస్కర్, గౌటే బాలరాజు, బిర్రు శ్రీనివాసులు, అంకతి భాస్కర్, సోమసాని చంద్రం, ఎర్రకోకుల అంజలి, ఎర్ర గోకుల జస్వంత్, మార్త జగదీశ్వర్, తదితరులు ఉన్నారు. 45 సంవత్సరాల క్రితం యోగ చేసిన ఫోటోలను రాపోలు రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా పాల్గొన్న వారికి చూపించడంతో ఆశ్చర్య0 వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్‌కు సన్మానం

*రాజాపేట, జూన్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర, షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ శనివారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపల్లి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఒత్తిడి ,ఆందోళన దూరం అవుతాయి

తుంగతుర్తి . జూన్ 21.(ప్రభాతవార్త.

ఒత్తిడి, ఆందోళ న దూరమవుతాయని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బందితో కలిసి యోగా చేసి మాట్లాడుతూ యోగా అనేది మానవుని నిత్య కార్యక్రమంలో భాగంగా చేర్చుకోవాల్సి న అవసరం ఉందని అన్నారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు



అన్నెపర్తి జ్ఞాన సుందర్ ,రవికుమార్, ఫర్వీన్,కుమారస్వామి, చంద్రమోళి, వజీర్,రాజారాం ,రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నాం

తుంగతుర్తి . జూన్ 21. ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల,లీ ల పై అక్రమ కేసులు పెడుతూ అక్రమ అరెస్టులు చేస్తూ కాలం గడుపుతుందని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ ప్రజాపాలన అని చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్న మైందనే భయంతోనే అక్రమ అరెస్ట్ లు చేస్తుందని అన్నారు.లీ కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వెంటనే బేషరతుగా విడుదల చేయాలని అన్నారు. ఈసమావేశం లో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్ ,గోపగాని రమేష్ ,మట్టిపెల్లి వెంకట్, తడకమళ్ల రవికుమార్ పాల్గొన్నారు.

## లక్ష విలువైన సామగ్రి బహుకరణ

తిరుమలగిరి జూన్ 21. ప్రభాతవార్త.



తిరుమలగిరి జెడ్.పి హెచ్ ఎస్ లో 19931994 ఎస్ ఎస్ సి బ్యాచ్ అప్పటి విద్యార్థులు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామేర శ్రీను కు ఒక లక్ష రూపాయలు విలువైన 40 సీలింగ్ ఫ్యాన్స్, 20 ట్యూబ్ లైట్స్, స్పోర్ట్స్ మెటీరియల్ (వాలి బాల్స్, రింగ్ బాల్స్, నెట్స్ )సామాగ్రిని అందజేశారు..ఈ కార్యక్రమంలో దుంపల క్రిష్ణ రెడ్డి, వయ్యాముల వెంకన్న,డా.రవీంద్రనాథ్ ఠాగూర్, కొంపెల్లి బుచ్చిమల్లు, లోడ ఎల్లాగౌడ్, మేడబోయిన శ్రీశైలం, పసునూరి అరుణ, ఏనుగుల భారతమ్మ, ముప్పారపు ఉపేందర్, ఆకుల వెంకటేశ్వర్లు,కందుకూరి ఉప్పలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది



తిరుమలగిరి జూన్ 21 ప్రభాతవార్త.

ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషి ఆరోగ్యంతో జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని నాగారం సిఐ ఈ రఘువీర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఫాతిమా స్కూల్లో తిరుమలగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ గురువులు సైదులు పలువురు యోగాసనాలు వేసి యోగ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో వచ్చేటువంటి జబ్బులనుండి రక్షి ంచుకోవడానికి యోగా సాధన తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన దేశ ప్రధాని మోదీ అంతర్జాతీయ దినోత్సవం గా గుర్తించడానికి ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టగానే 173 దేశాలు ఆమోదించాయని గుర్తు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తానని అందరు సహకరించాలని పిలుపునిచ్చారు. యోగా దినోత్సవంలో పాల్గొన్న వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు నాగారం ఎస్సై ఐలయ్య అరవ పెల్లి ఏఎస్ఐ రామకోటి మరియు పోలీస్ సిబ్బంది యువకులు స్వచ్ఛంద సంస్థల నాయకులు యోగ సాధకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు యువత బానిస కావొద్దు

మద్దిరాలజూన్ 21: ప్రభాత వార్త:



డ్రగ్స్, మద్యపానం యువత బానిస కావద్దని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నరసింహారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోడ్రగ్స్ నివారణ అవగహన కార్యక్రమంలో భాగంగా యువత కు ప్రజలకు అవగహన నిర్వహించడం జరిగింది డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు యువత చెడు వ్యసనాల వల్ల ఎలా చెడిపోతున్నారు వారి జీవితంలో డ్రగ్స్ వాడకం ఎలాంటి సమస్యలు వస్తున్నవి వివరించడం జరిగింది కార్యక్రమం లో గోరెంట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకర్ విచిత్ర వేషధారణలో పాల్గొని ప్రజలను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వీరన్న సిబ్బంది యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని మహిళలు కోలాటం

తిరుమలగిరి జూన్ 21 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని అనంతరం గ్రామంలో వర్షాలు కురవాలని మహిళలు వనరు దేవునికి ప్రత్యేక పూజలు చేసి కోలాటం పాడారు. రైతులు విత్తనాలు వేసి నెలరోజులు కావస్తున్నప్పటికీ వర్షాలు రాకపోవడంతో వేసిన మొలకలు ఎండిపోతున్నాయని గతంలో వర్షాలు రాకపోతే వనరు దేవునికి మహిళలు కప్పలకు నీళ్ల పోసి పోరాటం ఆడేవారని ఆది దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఈ కాలంలో కూడా వనరుదేవుడు కనికరించి వర్షాలు పడతాయని మహిళలు కోలాటం వాడుతున్నారు ఇప్పటికైనా మహిళల ఆటపాటలు చూసి ఒనర్ దేవుడు కనుకరించి వర్షాలు పడతాయని ఎదురుచూస్తున్నారు.

## జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

తుంగతుర్తి . జూన్ 21.(ప్రభాతవార్త.



కళాశాలలో అడ్మిషన్లు పెంచాలని డిఐఈఓ భాను నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ప్రస్తుత సంవత్సరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెరగాలని సూచించారు .కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కళాశాల లో విద్యార్థుల ఉత్తీర్ణశాతాన్ని పెంచాలని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు హాలాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం కళాశాలలో రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, రాజా మోహన్ అధ్యాపక బృందం ,అధ్యాపకేతర బృందం ఉన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పై బాలికలు దృష్టి సారించాలి

తిపురారం. ప్రభాతవార్త:

కిశోర బాలికలు బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన పోషకాహారా న్ని తీసుకోవడంతోపాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దామర చర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. శనివారం స్థానిక కంప సాగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కిశోర బాలికలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, వ్యక్తిగత ఆరోగ్య సమస్యలు, రక్తహీనత, చైల్డ్ హెల్ప్ లైన్ తదితర అంశాలపై వైద్యారోగ్య సిబ్బంది వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి ్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోపిశెట్టి మల్లేశ్వరి, విజయలక్ష్మి ్మి, వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ కమలమ్మ, సిబ్బంది భవాని, లీలావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్ ల బహుకరణ



మాడుగులపల్లి, జూన్ 21(ప్రభాత వార్త

మండలంలోని, పూసల పాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం, పాఠశాలకు ఫ్యాన్ లను, బెంచీలను, శనివారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి కి అందచేసి శాలువాతో సన్మానించిన పూసల పాడు కాంగ్రెస్ నాయకులు మందడి శ్రీధర్ రెడ్డి.పాఠశాలలో ఫ్యాన్ లు,బెంచీలను విద్యార్థుల కొరకు అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధర్మపురం మాజీ ఎమ్ పిటీసి చింతి రెడ్డి సైదిరెడ్డితదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ సేవలు అజరామరం

తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతం



తెలంగాణ సిద్ధాంత కర్త అమరజీవి ఆచార్య జయశంకర్ సార్ 14వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జయశ ంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించి మాట్లాడుతూ నాల ుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష లకు అనుగుణంగా సిద్ధాంత పరమైన పోరాటాన్ని రేకెత్తించిన తొలి. మలి విడత వీరుడు జయశంకర్ సార్ అని అన్నారు. వారియొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్ ,మండల నాయకులు మట్టిపెల్లి వెంకట్ ,గోపగాని రమేష్ ,తడకమళ్ల రవికుమార్, నాయకులు కొండగడుపుల వెంకటేష్ ,గోపగాని వెంకన్న ,పోడేటి లతీబ్ ,బొజ్జాసాయికిరణ్, తడకమళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెవెన్యూ సదస్సులు



..సూర్యాపేట జూన్ 21 ప్రభాతవార్త

:రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు నిన్నటితో ముగిసాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18 రోజులపాటు గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుకు రైతులు ప్రజలు నుండి అనూహ్య స్పందన లభించిందని జిల్లాలో 22 మండలాల్లోని 268 రెవెన్యూ గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో 44 ,741 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని దీనిలో ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నెంబర్ కు 9,032 ఇతరములకు 27, 430 వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు ఈ రెవెన్యూ సదస్సులో తమ దరఖాస్తుల అందజేశారని, దరఖాస్తుల పరిశీలన కొరకు శనివారం నుండి ఆగస్టు 15 వరకు అన్ని గ్రామాలకు రెవెన్యూ అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి యొక్క డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరిస్తారని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త

ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తంగడపల్లిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా బతికిన జయశంకర్ సార్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుడపాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, తోర్పునూరి నర్సింహా, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, అల్మాసిపేట కృష్ణ, చిన్నం బాలరాజు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, కొండ యాదగిరి, గంగదేవి రమేష్, ఎండి.ముషీర్, మహేష్, శివ, రాంప్రసాద్, లింగస్వామి, ఆంజనేయులు తదితరలున్నారు.

**విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..**



విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగాగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. వేడుకల్లో సంఘం అధ్యక్షులు కందుకూరి కిషోర్, ప్రధాన కార్యదర్శి ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, కొండోజు సంతోష్‌కుమార్, దాసోజు సంపూర్ణచారి, కూరేళ్ల బ్రహ్మాచారి, దాసోజు వెంకటాచారి, మల్లికార్జునచారి, నగేష్‌చారి, పాండు, శ్రీనివాసచారి, ప్రసాద్, సతీష్ తదితరులున్నారు.

# స్థానిక ఎన్నికలు సిద్ధం కావాలి

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 21 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ అన్నారు. నారాయణపురంలోని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి సర్పంచు, ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుడపాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్‌బాబు, కొన్‌రెడ్డి నర్సింహా, ఉప్పల కృష్ణ, చిలువేరు కృష్ణ,



నరిసంహా, శంకర్, కొండ నవీన్, విగ్నేశ్వర్, యాదయ్య, రమేష్, రవికుమార్, స్వామి, గొల్లూరి నవీన్, సింగం కృష్ణ, చిలువేరు అంజయ్య, రేవనపల్లి గోపాల్, రాజు, ముసాఖాన్, వాజిద్, నర్సింహా, బాలక్రిష్ణ, మాధవులు, రాసమల్ల రమేష్, సైదులు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలి

భువనగిరి రూరల్ జూన్ 21 ప్రభాతవార్త

:ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం భువనగిరి మండలపరిధిలోని వీరవెల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ పాలన పనితీరుపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పటేల్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ గౌడ్, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్, వడ్డెబోయిన వెంకటేశం, మట్ట ఆంజనేయులు గౌడ్, మండల ఉపాధ్యక్షులు తోటకూరి అశోక్ యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ సర్దార్ శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీజినిసిస్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

బొమ్మలరామారం జూన్ 21 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బొమ్మలరామారం గ్రామ శివారులో ఉన్న రీజినెస్ ఇండస్ట్రీస్ అధినేత ఐలేని ఇంద్రసేనారెడ్డి సహకారంతో మండల కేంద్రంతో పాటు పోచమ్మ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు ఇట్టి సీసీ కెమెరాలను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం శనివారం ప్రారంభం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాలతో అడ్డుకట్ట వేయొచ్చని ఎస్ఐ బుగ్గ శ్రీశైలం అన్నారు.గ్రామానికి సహకరించిన ఇంద్రసేనారెడ్డికి బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ బేతాళ శ్రీనివాసులు నాయకులు గుండోజు మోహన్ రావు జూపల్లి విజయ రాములు మైలారం ఈశ్వర్ మలబోయిన రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు....






# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బలమైన ఉద్యమాలు చేయాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్**

మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, గ్రామాలలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచేవిధంగా గ్రామంలో కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఈనెల 23, 24 తేదీల్లో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని ఎస్ఎన్‌డి ఫంక్షన్‌హాల్లో సిపిఎం నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులకు నియోజకవర్గంలోని జిల్లా, మండల, పట్టణకమిటి సభ్యులు, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించి కార్యకర్తల్లో రాజకీయ చైతన్యం తీసుకరానున్నట్లు తెలిపారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, పాపిరెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి క్రాస్ రోడ్డులో 14వ వార్డులో డ్రైనేజి కాలువపై అక్రమ నిర్మాణాలు చేపట్టగా శనివారం మున్సిపల్ అధికారులు స్పందించి జెసిబి సమాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో, నాలాలపై అక్రమ నిర్మానాలను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 21 ప్రభాతవార్త

అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవ వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాచీన శివాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చునగోని దేవేందర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుతుందన్నారు. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవం ్చకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాస్కర నర్సింహా, వంగరి రఘు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, జక్కర్తి భిక్షం, చిలువేరు వెంకటేశం, సంపతి సుధాకర్‌రెడ్డి, ఎలిజాల శ్రీను, కట్కూరి వెంకటేశం, గొల్లూరు యాదగిరి, కొండూరి బీరప్ప, సూరపల్లి జవహార్, జక్కర్తి నర్సింహా, ఉప్పాగుల గిరి, నెల్లికంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నార్లు.

## యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త*



ప్రతిరోజు యోగా చేయడం వల్ల అనేక శారీరక సమస్యల నుంచి, మానసిక ఒత్తిడి నుంచి బయటపడి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్పీక్యాంప్ హైస్కూల్ ఆవరణలో మండల ప్రభుత్వ పెన్షనర్లసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ యో గా దినోత్సవం కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాంత్రికమైన మానవ జీవితంలో శారీరక శ్రమ దూరం కావడంవల్ల అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, యోగా చేయడం వల్ల అలాంటి ఆరోగ్య సమస్యలు దరిచేరవన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో యోగా శిక్షకులు సత్యం,బోనాల శ్రీనివాస్,ఇందిరాల రాము,ఎంఈవో సైదానాయక్,పెన్షనర్ల సంఘం నాయకులు చెన్నా సైదులు,అంకతి అప్పయ్య, ధర్మూరి వెంకటేశ్వర్లు,కొపు ్ఎలవీరారెడ్డి,ౖ ఇవిఎన్.వ ూర్తి,దేవదా న వెంకటేశ్వర్లు,హెచ్‌ఎంలు జయప్రద,జానీ,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు యోగాను అందించింది భారతదేశం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త*



ప్రపంచ దేశాలకు క్రీస్తు పూర్వమే మహర్షి పతంజలి గురువు ద్వారా యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానిదని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ గౌడ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనదేశంలో యోగా ప్రాధాన్యతను తెలియజేస్తూ 2015 జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించేలా కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని జీవితకాలాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైడిమర్రి విజయ్,గుండా గోపి,కుందూరు కోటిరెడ్డి,కంటు నాగరాజు,జనార్ధన్‌రెడ్డి, గుండా నాగం ాజు,రం గనాధ్,బ ల ్వంత్‌సింగ్,జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతవా*

మండలం పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు పంజాల సోమయ్య ఇటీవల తాటిచెట్టు పైనుంచి కింద పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు .శనివారం వారి కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి గ్రామ గౌడ సంఘం ఉపసర్పంచ్ మామునూరి రాములు గౌడ్ రూ.5 వేల ఆర్థిక సాయం చేసి 50 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో సేవా యూత్ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలు ప్రతినిత్యం యోగా చేయాలి

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*



మండలంలోని వేపలమాదారం గ్రామంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్య క్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలుముఖ్యంగా వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు, నిత్య కార్మికులు తప్పనిసరిగా ప్రతిరోజు యోగా చేయాలని, యోగా పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, శ్రద్దగా యోగా చేయడం వల్ల వ్యవసాయ పనులు ఉత్సాహవంతంగా చేయవచ్చని అన్నారు. యోగా ఆసనముల గురించి, ఫలితాల గురించి వివరించారు. ఈ కార్య క్రమాల లో గ్రామ కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి,కన్నెకంటి శైలజతోపాటు పెద్ద సంఖ్యలో ఉపాధిహామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు, ఉద్యోగులకు యోగా చాలా ముఖ్యం

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో శనివారం జరిగిన అంతరా్జతీయ యోగా దినోత్సవ కార్య క్రమాల్లో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమలలో పని చేసే కార్మికులకు, ఉద్యోగులకు యోగా చాలా ముఖ్యమని, ప్రతినిత్యం గంటసేపు తప్పనిసరిగా యోగా చేయాలని కోరారు. యోగా చేయడం వల్ల అలసట, శారీరక బడలిక, అనారోగ్య సమస్యలు దరిచేరవని, పూర్తి స్థాయిలో మంచి ఆరోగ్యం లభిస్తుందని యోగా గురించి వివరించారు. ఈ కార్య క్రమాలలో యోగా మాస్టర్ నర్సింహారావుతోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు,కార్మికులు,కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యోగా దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా పలుచోట్ల యోగా కార్య క్రమాలు శనివారం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. హుజూర్ నగర్ టౌన్‌హాల్‌లో డివిజన్ స్థాయిలో సిఐ జి.చరమందరాజుతోపాటు ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు,యోగ సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జి.చరమందరాజు మాట్లాడుతూ పరిపూర్ణ ఆరోగ్యం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా చక్కని పరి ష్కారమని తెలిపారు. ప్రపంచంలో అన్ని దేశాలలో యోగాసనాలు సాధన చేసి జీవిత కాలాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని తెలిపారు. సబ్ జైల్‌లో నిర్వహి ంచిన యోగా కార్య క్రమంలో సబ్ జైలర్ మంగ్తానాయక్ మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యపరమైన సమస్యను, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రిప్రగడ సీతారామచంద్రరావు,ఇతర సబ్ జైల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలతోపాటు పెరల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా విద్యార్దులు,ఉపాధ్యాయులు యోగాసనాలు వేసి దాని ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎండిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి,పెరల్ ఇనిఫినిటి స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాశ్,ప్రిన్సిపాల్ మురుగన్,ఉపా ధ్యాయులు ప్రవీణ ్,హరీష్,రాజు,సైదులు,హైమావతి,అరుణ,ఝాన్సీ ,స్రవంతిపాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు,అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుద ర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజివెంకటనారాయ ణ,వామదేవశివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం అంతరా్జతీయ యోగా దినోత్సవ కార్య క్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లా డుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా ఆసనములు చేయడం వల్ల శారీరక, మానసిక సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రతిరోజు కార్యక్రమాలలో యోగాకు సమయ ం కేటాయించాలని, యోగా ఆసనములు శరీరమును బలపరుస్తాయని, రక్తప్రసరణ మెరుగుపడి హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుందని, యోగా చేయడంవల్ల అనారోగ్య సమస్యలు తొలుగుతాయని అన్నారు. విద్యార్దులందరితో యోగా చేయించారు. యోగా ఆసనముల గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్య క్రమా లలో పొనగండ్ల నారపురెడ్డి,కొండా ఉపేందర్ం కుమారి,అనస ార్య,శ్రీనివాసరావు,ఉపేందర్‌రావుతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాలొ్గన్నారు.

## యోగా చేయడం వల్ల చదువులలో మంచి ఫలితాలు



*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో ప్రధానోపాధా ్యయులు భూక్యా రాములునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా చేయడం వల్ల చదువులలో మంచి ఫలితాలు ఉంటాయని, జ్ఞాపకశక్తి పెరుగుతుంది, కంటిచూపు మంచి గా ఉంటుందని, మనసు ఉల్లాసంగా ఉంటుందని, చదువుల పట్ల శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. యోగా ఆసనముల గురించి, ఫలితాల గురించి సుదీర్ఘంగా వివ రించారు. విద్యార్థులతో యోగా చేయించారు. ఈ కార్య క్రమాలలో గంధం రంగారావు,రవీంద్రరావు,మధు,మదన్‌మోహన్‌గుప్త,హనుమంతరావు,నాగేశ ్వరరావు,బాస్క ర్‌రావు ,బాలాజీ, శ్రీనివాసం ావు,ఉపేందర్ ,రహేనా,అరుణకుమారితోపాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## బాలికలంతా శ్రద్ధగా యోగా చేయాలి

*మేళ్లచెరువు జూన్ 21 ప్రభాతవార్త*

స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో శనివారం అంతరా ్జతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ బాలికలు ప్రతిరోజు తప్పనిసరిగా, శ్రద్ధగా యోగా చేయాలని, మహిళల ఆరోగ్య రక్షణకు, బాలికల చదువులకు యోగా చాలా మేలు చేస్తుందని అన్నారు. యోగా ఆసనముల గురించి సుదీర్ఘంగా

# తెలంగాణ అభివృద్దే జయశంకర్ సార్‌కు ఘనమైన నివాళి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త





ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ స్వాప్నికుడు, ఆచార్య జయశంకర్ ఆశయ సాధనతో సాధించిన తెలంగాణ అభివృద్దిఅయనకు ఘనమైన నివాళి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. ఆచార్య కొత్తపల్లిజయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివార ఎమ్మెల్యే కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు తన జీవితాన్నిత్యాగం చేసిన మహానుభావుడు జయశంకర్ సార్ అని అయన ఒక విద్యావేత్తకే కాకుండా అయన చూపిన పోరాట పటిమ మనందరికిస్ఫూర్తిదాయమన్నారు. తెలంగాణ దార్శనికుడు, మార్గనిర్దేశకుడిగా నిధులు, నీళ్లు, నియామకాలు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణసాధనతోనే తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవచ్చుని నమ్మిన మహానుభావుడు జయశంకర్‌సార్ అన్నారు. అయన స్ఫూర్తితోమిర్యాలగూడ అభివృద్దిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సి రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు అంగోతు చక్రీనాయక్, అబ్దుల్లా, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలను ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగం చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శి జయరాజ్‌ల అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళీయాదవ్,వినోద్, కిరణ్, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ అధ్వర్యంలో..తెలంగాణ సిద్దాంతకర్త, మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమ రూపశిల్పి ప్రొఫెసర్, కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగాశనివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ 4కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు పోరాడిన గొప్పఉద్యమకారుడు జయశంకర్ సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి ఇలియాస్‌ఖాన్, ఎండి మాజీద్, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాస్‌రావు, గుడిసె దుర్గాప్రసాద్, ఎండి షోయబ్, జక్కా నాగేశ్వర్‌రావు, గంటా శ్రావణ్‌రెడ్డి, గంగుల బిక్షంయాదవ్, వేణు, చందుయాదవ్, రామావతారం, తుమ్మల ఫణికుమార్, పోల నాగార్జున,కొర్రపిడత లింగరాజు, నాగరాజు, చల్లా అంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల సీజ్ కేసులో పరారీ లో ఉన్న ఇద్దరు నింధితులు ,

సూర్యాపేట జూన్ 21 ప్రభాతవార్త:




పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఏ 1, ఏ 6 ఇద్దరినీ ఈరోజు అదుపులోకి తీసుకొని నిందితుడి అరెస్టు వివరాలు తన కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్. మాట్లాడుతూ.9వ తారీకు రోజున ఆత్మకూరు మండలం పాతర్లపాడు బస్ స్టేజ వద్ద సిసిఎస్ , ఆత్మకూరు పోలీస్ స్టేషన్ల సంయుక్త వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న మహబుబబాద్ జిల్లాకు చెందిన తండా నగేష్ అనే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగినది. ఇతని వద్ద మచిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకొని ఇతని సమాచారంపై మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని మొత్తం 20 కి క్వింటాల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేయడం జరిగినది. ఇట్టి నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను ఏ4: బాణోతు జయరాం అరుణోదయ కంపెనీ ఎం డి అయిన ఏ1 మాగులూరి సాంబశివరావుకు, ఏ5: తరిగొప్పుల శ్రీనివాస రావు మధ్యవర్తిగా ఉండి ఏ6 చెవుల నర్సింహులు తో నాకు పంపగా, ఒక్కొక్క ప్యాకెట్ రూ. 800/ కు కొనుగోలు చేసి వాటిని ఏ3: పంది రాముకు (2) బస్తాలు, ఒక్కొక్క ప్యాకెట్ రూ. 900/ చొప్పున కొనుగోలు చేసినాడు. ఆ తరువాత ఆ53: పంది రాము నుండి ఏ2: తండ నగేష్ కు ఒక బస్తా రూ. 1100/ కు కొనుగోలు చేసినాడు. ఏ2: తండ నగేష్ ఇట్టి ఒక్కొక్క ప్యాకెట్ ను రూ. 1300/ చొప్పున రైతులకు అమ్మి లబ్ధి పొందినాడు. .

# ఆయిల్ పామ్ గురించి ప్రజలకి అవగాహన కల్పించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్ 21 ప్రభాతవార్త:




రైతులకి ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు వస్తాయని ప్రజలకి నమ్మకం కల్గించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు ఉద్యానవన అధికారులు, పతంజలి కి చెందిన అధికారులతో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సరీలలో మొక్కలకు నీరు ఎక్కువగా సరఫరా చేసి మంచిగా పెంచాలని, 15 రోజులలో ఇప్పటికే ఆసక్తి చూపిన రైతులకి చెందిన 800 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకి ఆదేశించారు.అలాగే రైతులకి డ్రిప్ ఇరిగేషన్ కొరకు డి డి లు త్వరగా తీపించాలని, ఎవరైనా ఆర్థిక సమస్య ఉన్న రైతులుంటే వారికి సహకార బ్యాంకు ద్వారా లోన్లు ఇప్పించి డ్రిప్ ఇరిగేషన్ కొరకు డి డి లు తీపించాలని తెలిపారు.రైతులకి ఇప్పటికే పంట చేతికి వచ్చిన ఆయిల్ పామ్ తోటలకి తీసుకెళ్లి ఆ రైతుల ద్వారా నూతన రైతులకి అవగాహన కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగుపై రైతుల సందేహాలు నివృత్తి చేయుటకి ఒక కాల్ సెంటర్, మొబైల్ యాప్ ఏర్పాటు చేయాలని దాని ద్వారా రైతులకి సూచనలు ఇవ్వాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే 4740 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు అవుతుందని202526 సంవత్సరంలో జిల్లాలో నూతనంగా 3000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని జులై చివరి నాటికి రైతులని గుర్తించాలని ఆదేశించారు .ఆయిల్ పామ్ గెలల సేకరణ కేంద్రం రైతులందరికి అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ రైతులకి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమా వేశంలో జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, ఉద్యానవన టెక్నీకల్ అధికారి మహేష్, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ నరేష్,పతంజలి కంపెని అధికారులు యాదగిరి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రములో మరో కీలక ముందడుగు

భువనగిరి, జూన్ 21 ప్రభాతవా



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనార్థం వచ్చే ప్రతి భక్తునికి ప్రధానాలయంలో అభిషేక తీర్థ సంప్రోక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు మొదటగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు మాట్లాడుతూ స్వయంభువుల ఉదయం అభిషేకం చేసిన తీర్థ సంప్రోక్షణ ద్వారా ప్రతి భక్తునికి పవిత్రత చేకూరుతుందని అన్నారు. త్రికరణ శుద్ధి కలిగేందుకు తీర్థ సంప్రోక్షణ, తీర్థ వితరణ, ప్రసాద వితరణ కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. శరీర శుద్ధి కోసం తీర్థ సంప్రోక్షణ, ఆత్మ అంతః శుద్ధి కోసం తీర్థ స్వీకరణ, ప్రసాదం సేవించడంతో శరీర రుగ్మతలు దరి చేరవని అన్నారు. గర్భాలయంలో ఆవు నెయ్యితో దీపారాధన కార్యక్రమం చేపట్టడం వల్ల భక్తులు సంతోషం చేశారని అన్నారు. ప్రతి శనివారం లడ్డు ప్రసాదం మిగతా రోజులలో పులిహోర ప్రసాదం ఉచితంగా పంచడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా భక్తులు తెలిపారు. అభిషేక తీర్థ సంప్రోక్షణ కార్యక్రమంలో మొదటగా ఆలయ చైర్మన్ నరసింహమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రసాదముల తయారీలో నూతన బాయిలర్స్ ఏర్పాటు : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం ప్రసాద తయారీ విభాగంలో రెండు బాయిలర్లను ఏర్పాటు చేశారు ఒక్కొక్క కెపాసిటీ 102 కిలోల ప్రసాదం తయారు చేసే సామర్థ్యం ఉంటుందని 40 నిమిషములలో ప్రసాదం సిద్దమవుతుందని ఆలయ ఈవో వెంకట్రావు చెప్పారు. పులిహోర ప్రసాదం కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పంపిణీ అయ్యే విధంగా భక్తుల సదుపాయం కోసం బాయిలర్ల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద తయారీలో నాణ్యతను పరిశీలించిన ఆయన తగు సూచనలు ఇచ్చారు. శ్రీ స్వామి వారి దర్శనం కోసం కొండపైకి వచ్చే మెట్ల మార్గం భక్తులకు ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేసేందుకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. కొండపైన అఖండ దీపారాధన ప్రదేశం వద్ద నూతనంగా భక్తులకు లడ్డూ పులిహోర ప్రసాదం అమ్మకం టికెట్ కౌంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. శివాలయంలో ఈవో వెంకట్రావు భక్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించి తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో సదుపాయాలు చేయనున్నట్లు చెప్పారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 21 ప్రభాతవార్త



అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. దివీస్ ల్యాబొరేటరీస్ పరిశ్రమ ఆవరణలో యోగా గురువు పాలకుర్ల పాండు ఆధ్వర్యంలో దివీస్ ఉద్యోగులతో కలిసి యోగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో దివీస్ జీఎంలు పెండ్యాల సుధాకర్‌రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గరికపాటి నాగమల్లేశ్వర్‌రావు, సీనియర్ ఆఫీసర్ కె.శివప్రసాద్, ఉద్యోగులు తదితరులున్నారు. స్థానిక ఫైలాన్ పార్కులో యోగా మాస్టర్ గంగిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బిజెపి నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా వలిగొండ రోడ్డులో మార్నింగ్ వాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో అసోసియేషన్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య, బత్తుల శ్రీశైలం, వెంకటేశం, బండి వెంకటరెడ్డి, రాజు, కాసర్ల సత్యవర్ధన్‌రెడ్డి, కళ్యాణ్, నాగరాజు, ఉప్పాగుల శ్రీశైలం, మొగుదాల రాజేష్, సాయికుమార్, మనీ, జక్కర్తి శేఖర్, మురళి, చైతన్య తదితరులున్నారు. అదే విధంగా ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవ రణ లో కన్నుల పం దుగగా నిర్వహించారు. 12 సూర్య నమ స్కారాలు, తడాసనం, వజ్రాసనం, పాదోత్తానాసనం, శీర్షాసనాలను నిర్వహించారు. వేడుకల్లో పాఠశాల చైర్మన్ కె వి .కృష్ణా రావు, ప్రిన్సి పల్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు మన్నె శివరాణి, మాలిక్ తదితరులున్నారు.